# విద్యార్థులకు వైజ్ఞానిక పరిజ్ఞానం ఎంతో అవసరం.

విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల మధ్య ఉమ్మడి అభ్యాసాన్ని ప్రోత్సహించడం దీని లక్ష్యం.

ఆతిథ్య పాఠశాల ద్వారా వినూత్నమైన మరియు ఉత్తమ పద్ధతుల ప్రదర్శన.




తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

## స్టేట్ రౌండప్
STATE ROUNDUP



# బెట్టింగ్ యాప్స్ ద్వారా కోట్లు లూటీ




**హైదరాబాద్**

పోలీస్ డిపార్ట్మెంట్ బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేస్తున్న సెలెబ్రిటీలపై చాలా తీవ్రమైన యాక్షన్ తీసుకోవడానికి సిద్ధంగా ఉంది. ఇప్పటికే హర్ష సా, బన్నీ సన్నీ యాదవ్ వంటి వారి కోసం గాలింపు చర్యలు మొదలు పెట్టారు. త్వరలోనే యాంకర్ శ్యామల, బిగ్ బాస్ కంటెస్టెంట్స్ విష్ణు ప్రియ టేస్టీ తేజ వంటి వారిపై పోలీసులు కేసు నమోదు చేసారు. వీరితో పాటు రీతూ చౌదరి, కిరణ్ గౌడ్, పరేషాన్ బాయ్స్ ఇమ్రాన్, ఇలా మొత్తం మీద 11 మంది టాప్ సెలబ్రిటీస్ పై కేసులు నమోదు చేసారు. వీరిపై త్వరలోనే కఠినమైన యాక్షన్ తీసుకునే అవకాశం ఉంది. చిన్న పిల్లల జీవితాలతో ఆడుకునే ఇలాంటి మహమ్మారి యాప్స్ ని ప్రమోట్ చేయడం చాలా తప్పు కదా, సెలెబ్రిటీస్ తప్పు అని తెలిసి కూడా ఎందుకు ప్రమోట్ చేస్తున్నారు అంటే, అందుకు కారణం డబ్బు.ఒక సినిమా లేదా ఒక సీరియల్ చేస్తే వీళ్లకు ఎన్ని కోట్లు వస్తాయో తెలియదు కానీ, బెట్టింగ్ యాప్స్ కి ప్రమోట్ చేస్తే 500 కోట్ల రూపాయిల వరకు సంపాదించుకోవచ్చు అట. హర్ష సాయి అలా 500 కోట్ల రూపాయిల డీల్ ని రీసెంట్ గానే కుదురించుకున్నాడట. ఇతనికి యూట్యూబ్ లో కోటి మందికి పైగా ఫాలోవర్లు ఉన్నారు. ఇక ఆ రేంజ్ లో రెమ్యూనరేషన్ డిమాండ్ చేయకుండా ఎందుకు ఉంటాడు చెప్పండి?, ఇవన్నీ పోలీస్ డిపార్ట్మెంట్ దృష్టికి వెళ్లడంతో వెంటనే యాక్షన్ తీసుకోవడం మొదలు పెట్టారు. కేసు ఇలా నమోదు అయ్యింది, అలా ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ రీతూ చౌదరి 'చసే నో టూ బెట్టింగ్ యాప్స్' అంటూ ఒక వీడియో ని చేసి - మిగతా 2లో

## ఉపాధి హామీ, పంచాయతీరాజ్ పనులు వేగవంతం చేయాలి



**జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పంచాయతీరాజ్ ఇంజనీర్ అధికారులతో కలెక్టర్ సమీక్ష**

**సంగారెడ్డి , మార్చ్ 18 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి ,:-**

ఉపాధి హామీ, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో గ్రామాలలో చేపట్టిన పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం జిల్లాలో - మిగతా 2లో

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి18**

నారాయణపేట జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. మంగళ వారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో కలెక్టర్ హౌసింగ్, డి ఆర్ డి ఏ, విద్యాశాఖ, ఆరోగ్య, పీఆర్, - మిగతా 2లో

## బెట్టింగ్ యాప్స్ ద్వారా కోట్లు లూటీ

-మొదటిపేజీ తరువాయి

అప్లోడ్ చేసింది. ముందు నుండే ఇలాంటి క్యాంపైన్స్ ఎందుకు రన్ చేయలేదు?, దెబ్బ పడితే కానీ నొప్పి తెలియలేదు అన్నమాట. ఇప్పుడు దీనిపై ఫుల్ నెగటివ్ క్యాంపైన్ నడుస్తుంది కాబట్టి, ఎవ్వరూ చేయడం లేదు, భవిష్యత్తులో వేడి తగ్గిన తర్వాత మళ్ళీ బెట్టింగ్ యాప్స్ ని ప్రమోట్ చేయరని గ్యారంటీ ఏమిటి. డబ్బు మనిషి చేత ఎలాంటి పనిని అయినా చేయిస్తుంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీసుల చర్యలు ఎలా ఉండబోతున్నాయి అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారిన అంశం

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

-మొదటిపేజీ తరువాయి

డీపీ వో, మున్సి పల్ శాఖల అధికారులతో ఆయా శాఖల ప్రగతి పనుల పై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో సొంత స్థలాలు ఉన్న 859 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, వాటిలో ఇంత వరకు ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయని అడిగారు. స్పందించిన హౌసింగ్ పీడీ శంకర్ ఇప్పటి వరకు 165 గ్రౌండింగ్ అయ్యాయని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో రాష్ట్రవ్యాప్తంగా మన జిల్లా 6 వ స్థానంలో ఉందని తెలిపారు. మిగతా ఇండ్ల నిర్మాణాలను కూడా త్వరగా మొదలుపెట్టి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పరంగా సెర్ఫ్ కు సంబంధించి మహిళలకు సోలార్ పవర్ ప్లాంట్లు, బస్సులు, న్యూ ఎంటర్ ప్రైజెస్ ఎంత వరకు వచ్చాయని కలెక్టర్ డిఆర్డిఓ మొగులప్ప ను అడిగి తెలుసుకున్నారు. అయితే బ్యాంక్ లింకేజీలో రాష్ట్రంలో మన జిల్లా ర్యాంకు 32 వ స్థానంలో ఉండట%శీ%పై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. పనితీరు సరిగ్గా లేని ఏపి ఏం లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిఆర్డిఓ ను ఆదేశించారు. 2025-26 సంవత్సరానికి విద్యార్థులకు పంపిణీ చేసే స్కూల్ యూనిఫాంల కుట్టే ప్రక్రియ పై ఆమె చర్చించారు. 2024-25 లో జరిగిన పొరపాట్లు,లోటు పాట్లు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డిఆర్డిఎ, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. ఒక్కో విద్యార్థికి రెండు జతల యూనిఫామ్ లు గడువులోపు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన రోడ్లు పంచాయతీ భవనాలు, అంగన్వాడి కేంద్రాల వివరాలను కలెక్టర్ పిఆర్ ఈ ఈ హీర్యా నాయక్ ను అడిగి, వెంటనే మిగిలిన పనులను పూర్తి చేయాలన్నారు. పదో తరగతి పరీక్ష ఏర్పాట్లు, బాబుజి జాతర పనులు, ఆస్తి పన్ను, ఎల్ఆర్ఎస్, ఈజీఎస్ పనుల గురించి శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు . గడువులోపు పనులన్నీ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమీక్షలో స్థానిక సంస్థల అదనప కలెక్టర్ సంచిత్ గ్యాంగ్ వార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, డిఈ వో గోవిందరాజులు, జి సి డి ఓ నర్మదా, డిపిఓ సుధాకర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ భోగేశ్వరులు పాల్గొన్నారు.

## మా జన్మ ధన్యమైందని భవిస్తున్నా..

### విప్ ఆది శ్రీనివాస్

తెలంగాణ కులగణన సర్వే దేశానికే రోల్ మోడల్ గా నిలిచిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం తూతుమంత్రంగా చేపట్టిన సర్వేలా కాకుండా పక్కగా లెక్కలతో పకడ్బందీగా సర్వే నిర్వహించామని పేర్కొన్నారు. తెలంగాణ సమగ్ర సర్వేను చూసి దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలనే డిమాండ్లు పెద్ద ఎత్తున డిమాండ్లు వస్తున్నాయని అన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో తమ అధినేత రాహుల్ గాంధీ కూడా దేశ వ్యాప్తంగా కులగణన జరపాలని డిమాండ్ చేశారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చైర్మన్‌గా ప్రభుత్వం బీసీ డెడికేటెడ్ కమిటీ వేసి ఎక్కడా భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా సర్వే కొనసాగిందని అన్నారు. కులగణలో 56.36 శాతం బలహీనవర్గాలు ఉన్నట్లుగా

## ఉపాధి హామీ, పంచాయతీరాజ్ పనులు వేగవంతం చేయాలి

-మొదటిపేజీ తరువాయి

గ్రామీణాభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో మినీ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఇప్పటికే ప్రారంభమైన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువు అయిన ఈ నెల 24లోపు పూర్తిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా గ్రామాలలో నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్ల పనులను, ఈ గడువులోగా పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన రహదారులు వేయించాలని అన్నారు. గ్రామీణాభివృద్ధి పనులకు అవసరమైన సాంకేతిక అనుమతులను అధికారులు వెంటనే పొందాలని కలెక్టర్ సూచించారు. అనుమతుల ఆలస్యానికి పనులు నిలిచిపోకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో మస్టర్ లు, జనరేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, అలాగే ఆ పనులకు సంబంధించిన ఫోటోలు సిద్ధం చేయాలని %ణ=ణూ% అధికారులకు సూచించారు. ప్రతి అభివృద్ధి కార్యక్రమం పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

పల్లెల్లో నడుస్తున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, రోడ్ల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. గ్రామాలలో వేస్తున్న రోడ్లను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయడం, మెటీరియల్ సమకూర్చడం, నిర్మాణ నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు, రోడ్ల నిర్మాణం సరిగ్గా జరుగుతున్నదని నిర్ధారించుకోవాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రతిపాదించిన పాఠశాల అభివృద్ధి పనులను అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని సూచించారు. పాఠశాలలకు అవసరమైన రోడ్లు, కాంపౌండ్ వాల్ నిర్మాణాలను వేగంగా పూర్తిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థులకు మరింత సురక్షితమైన వాతావరణం అందించేందుకు వీటిని ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచించారు.

ఇప్పటికే ప్రారంభించిన పనుల పరంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయం పెంచుకుని, ప్రజలకు ఉపయోగ పడేలా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. అభివృద్ధి పనులలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువుల్లో పనులను పూర్తిచేయాలని అన్నారు.

ఈ సమావేశ లో డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ జ్యోతి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు,
గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఛారిత్రాత్మక నిర్ణయం. టీ బీసీ జేఏసీ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్.

**జగిత్యాల :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు పెట్టి కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రం లోని టీ బీసీ జేఏసీ భవన్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కుల గణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని,బీసీ సంక్షేమ మంత్రి శాసనసభ లో అన్నట్లుగా బీసీ వర్గాలు వెనుక బడిన వర్గాలు కావు..వెన్నెముక వర్గాలేనన్నారు. రిజర్వేషన్ల పెంపుకు రాజ్యాంగ సవరణ చేయించేందుకు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. తమిళనాడు లో రిజర్వేషన్లను రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్ లో చేర్చినట్లు తెలంగాణ బీసీ రిజర్వేషన్లను కూడా చేర్చాలని టీ బీసీ జేఏసీ తరపున కేంద్రాన్ని కోరుతున్నాం.పార్లమెంట్ లో ఆమోదం పొంది చట్టసభలు,విద్య,ఉద్యోగ రంగాల్లోని 42 శాతం అవకాశాలు దక్కితే హర్షిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కొండా లక్ష్మణ్,కార్యదర్శి ములస్తం శివ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి బండారి విజయ్,ఉపాధ్యక్షుడు సింగం భాస్కర్,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వెల్ముల ప్రకాష్ రావు,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,లీగల్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల సత్యనారాయణ, మహిళా జేఏసీ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,జగిత్యాల పట్టణ అధ్యక్షురాలు సింగం పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి మహిళా కమిషన్ సమన్లు

**హైదరాబాద్ :** ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వ్యాఖ్యలపై మహిళా కమిషన్ సీరియస్ అయింది. ఎస్టీ మహిళా కార్పొరేటర్ సుజాత నాయక్ పై అసభ్యకర వ్యాఖ్యలకు చేసిన ఎల్. బి నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై మహిళా కమిషన్ లో ఫిర్యాదు చేసారు. జి.హెచ్. యం. సి ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ళ శారద కలసి బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ కార్పొరేటర్లు. మహిళా కార్పొరేటర్ సుజాత నాయక్ మధు యాష్కి తో హనీమూన్ కి వెళ్లారు అని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మహిళా కమిషన్ సీరియస్ గా తీసుకున్నారు. కమిషన్ ముందు హాజరు కావాలంటూ బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి మహిళా కమిషన్ సమన్లు జారీ చేసింది. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న మహిళా కార్పొరేటర్ పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అంటే మహిళా లోకాన్ని అగౌరవ పరచడమే అంటూ మహిళా కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. మహిళా కమిషన్ ముందు కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ బోరుమని ఏడ్చారు.

## అప్లయ్..అప్లయ్ నో రిప్లయ్ : ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్

నేనే సీనియర్.. నాకు ఎవరూ చెప్పాల్సిన అవసరం లేదు

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడిన ఆయన అప్లయ్..అప్లయ్ నో రిప్లయ్ అన్నట్లుగా ఇక్కడ నడుస్తోందని అన్నారు. తనకు తెలియకుండానే తన నియోజకవర్గంలోని ఓ ఈద్గా గ్రౌండ్ వద్ద సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారని నేను నా రెగ్యులర్ స్టైల్ లో వెళ్లి పగలగొట్టానని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇదే స్థలానికి పక్కన ఉన్న మరికొంత స్థలంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కోసం ల్యాండ్ ఇవ్వమంటే అధికారులు ఇవ్వలేకపోయారు. కానీ ఆ పక్కనే ఉన్న ఈద్గా గ్రౌండ్ లో లోకల్ ఎమ్మెల్యేను నా దృష్టికి తేకుండానే సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారన్నారు. అందుకే నాకు వేరే ఆప్షన్ లేక దాన్ని పగలగొట్టానన్నారు. అలాగే మిడ్ డే మీల్స్ లో విద్యార్థులకు ఎగ్స్ ఇవ్వడం లేదని ఆ పిల్లలకు మనం ఎగ్స్ ఇవ్వాలి కదా అన్నారు. నా నియోజకవర్గం పరిధిలోని అంశాలపై సీరియస్ యాక్షన్ తీసుకోవాలని నోట్ చేసుకుంటామని చెప్పడం కాదన్నారు. నాకు ఎవరూ చెప్పాల్సిన అవసరం లేదు. నాకు తెలుసు ఏం మాట్లాడాలో.. అందరికంటే సీనియర్ ఎమ్మెల్యేను నేను అంటూ కామెంట్స్ చేశారు. నూతన భవనాల నిర్మాణాల విషయంలో సోషల్ మీడియాలో చిన్నచిన్న పత్రికలతో బ్లాక్ మెయిల్ లో చేస్తున్నారు. వీరికి జీహెచ్ఎంసీ అధికారులు వణికిపోతున్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు ఫోన్ చేసినా స్పందించరు కానీ సోషల్ మీడియా పర్సన్స్ ఫోన్ చేస్తే మాత్రం భయపడుతున్నారని అన్నారు. ఆ తర్వాత అధికారులు వారు కలిసి లావాదేవీలు చేసుకుంటున్నారని ఆరోపించారు. వీటిపై యాక్షన్ తీసుకోవాలని కోరారు.

## పైలాన్ కట్టిన పట్టణంలోనే నీళ్లు లేవు

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాల్లో ఐదో రోజు ఉదయం కాంగ్రెస్ మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తన నియోజకవర్గంలో నెలకొన్న నీటి సమస్యలను లేవనెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక ఫ్లోరైడ్ ఉన్న ప్రాంతంగా మునుగోడు నియోజకవర్గం ఉందని, ఎంతో ప్రతిష్టాత్మకంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంటింటికి నల్లా అని చెప్పి మిషన్ భగీరథ కు 50 వేల కోట్ల రూపాయలు అప్పు తీసుకొచ్చిందని.. ఇందులో పైలాన్ కట్టిన చౌటుప్పల్ పట్టణం లోనే నీళ్లు లేవని చెప్పుకొచ్చారు. మిషన్ భగీరథ కోసం వేలకోట్ల రూపాయల అప్పులు చేసి నిర్మించిన ప్రాజెక్టు వల్ల కాంట్రాక్టర్లు బాగుపడ్డారు కానీ దాని ఫలితాలు ప్రజలకు సరిగ్గా అందలేదని చెప్పుకొచ్చారు. రోజు రోజుకు ఎండల తీవ్రత పెరిగిపోతుండటం వల్ల నారాయణపూర్ చౌటుప్పల్ మండలాలలో భూగర్భ జలాలు పడిపోయి పంటలు ఎండిపోతున్నాయని చెప్పుకొచ్చారు.

# అక్రమ అరెస్టు.. అక్రమ నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు

**– అసెంబ్లీ ముట్టడికి బయలు దేరువెళ్తున్న బిఆర్ఎస్వి నాయకుడు జట్గొండమారుతి**

**జహీరాబాద్, మార్చ్ 18( ప్రజా జ్యోతి న్యూస్ )**



తమ పదవి కాలంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని కోరుతూ రాష్ట్ర సర్పంచుల మంగళవారం ఉదయం జహీరాబాద్ నుండి హైదరాబాద్ తరలి వెళున్న న్యాల్కల్ మండల్ మల్గి గ్రామ తాజా మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ వి నాయకుడు జట్గొండ మారుతి న్యాల్కల్ మండల్ లో పోలీసులు అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తమ పదవి కాలం ముగిసి ఒక సంవత్సరం గడిచి పోయినా ప్రభుత్వం బిల్లులు చెల్లించక పోవడంతో ఈరోజు రాష్ట్ర సర్పంచుల అసెంబ్లీ ముట్టడికి జాహీరాబాద్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ఉదయమే హైదరాబాద్‌కు తరలి వెళ్ళడానికి సిద్ధం కావడంతో పోలీసులు అరెస్టు చేశారు. సందర్భంగా బిఆర్ఎస్ వి నాయకుడు జట్గొండ మారుతి మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించిన ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో ఉద్యమానికి సిద్ధమైనట్టు తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పంచాయతీలో నిధులు అందుబాటులో లేకపోయినప్పటికీ సర్పంచులు అప్పు చేసి మరి అభివృద్ధి పనులు చేశారని ఆ బిల్లులు చెల్లించక పోవడం విచారకర మని ఆవేద వ్యక్తం చేశారు. బిల్లులను వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

# విద్యార్థులకు వైజ్ఞానిక పరిజ్ఞానం ఎంతో అవసరం.

**– విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల మధ్య ఉమ్మడి అభ్యాసాన్ని ప్రోత్సహించడం దీని లక్ష్యం.**

**– ఆతిథ్య పాఠశాల ద్వారా వినూత్నమైన మరియు ఉత్తమ పద్ధతుల ప్రదర్శన.**

**– ప్రధానోపాధ్యాయులు సాంబయ్య**

**వెల్దుర్తి ప్రజా జ్యోతి మార్చ్ 18**




ట్విన్నింగ్ పాఠశాలల సందర్శనలో భాగంగా మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి విద్యార్థులు అంతా కలిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుకునూర్, యశ్వంతరావుపేట్, అందుగులపల్లి తాండా పాఠశాలలను సందర్శించడం జరిగిందని వెల్దుర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో 6 నుండి 9వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశం. విద్యార్థులకు సహచరులతో కలిసి నేర్చుకోవడానికి మరియు సమూహ అభ్యాసానికి అనుకూలమైన వాతావరణాన్ని అందించడం ద్వారా అభ్యాస ప్రక్రియను బలోపేతం చేయడంలో ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయులకు మెరుగైన మరియు ప్రభావవంతమైన బోధనా పద్ధతులను అవలంబించే అవకాశాన్ని కల్పించింది. తరగతి గదిలోపల మరియు వెలుపల అభ్యాసనాన్ని ప్రోత్సహించడానికి, విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల మధ్య ఉమ్మడి అభ్యాసనాన్ని ప్రోత్సహించడమే దీని లక్ష్యం. రెండు పాఠశాలలు కలిసి ఎక్కువ అవగాహన కోసం కలిసి పని చేయడానికి పాఠశాలల మధ్య భాగస్వామ్యం అంటామని ఆయన తెలిపారు. ట్విన్నింగ్ పాఠశాల ద్వారా ఒక పాఠశాల నుండి ఇంకో పాఠశాలకు జ్ఞానాన్ని అందించడము, సమవయస్కుల ద్వారా విజ్ఞానాన్ని నేర్చుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఏ యాదగిరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుకునూర్ ప్రధాన ఉపాధ్యాయులు ఎన్ సీతారాం ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటస్వామి, శ్రీనివాసరావు, నరసింహారెడ్డి, చార్లెస్, అర్చన జయసుధ, పద్మజ, నవనీత, శైలజ, రాధిక, రాము, వెంకట్ రెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ నిధులను వెంటనే విడుదల చేయాలి

**– తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్**

**మార్చి 18, ఫరూక్నగర్ ప్రజా జ్యోతి( ప్రతినిధి):**



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీల మూడు వారాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు నియోజకవర్గ కన్వీనర్ శ్రీను నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం నాడు ఆయన ఫరూక్ నగర్ మండలంలోని పీర్లగూడ. చించోడు. అయ్యవారిపల్లి గ్రామాలలో ఉపాధి హామీ పని చేస్తున్న పని ప్రదేశంలో ఆయన సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రటి ఎండలో పనిచేస్తున్న ఉపాధి హామీ కార్మికులకు పని చేస్తున్నారని వారికి కనీస అవసరాలు తాగేందుకు నీళ్లు ఎండ నుంచి ఉపశమనం కలిగించుటకు టెంటును మరియు ప్రథమ చికిత్స వంటి సౌకర్యాలు అందించాల్సి ఉన్న ఏవేవి అందుబాటులో లేవు అదేవిధంగా ఉపాధి హామీ కార్మికులకు ఉపాధి కూలీ రోజువారి 300 నుంచి 800 పెంచి ఇవ్వాలని వారం వారం కూలి డబ్బులు వెంటనే ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వం డిమాండ్ చేశారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమిలేని పేదలకు 12,000 అందరికీ వర్తింప చేయాలని. ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను కట్టించి ఇవ్వాలన్నారు కొత్తగా దరఖాస్తు చేసిన అందరికీ జాబ్ కార్డులను ఇచ్చి పని కల్పించాలన్నారు లేనిచో కార్మికులను. ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు ఉపాధి కూలీలు మల్లేష్ కిట్టు చంద్రకాంత్. శ్రీను యాదయ్య. శంకర్ నాయక్. శివ శంకర్ ఆంజనేయులు కృష్ణయ్య. రామచంద్రయ్య. ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం




**జహీరాబాద్, మార్చ్ 18( ప్రజా జ్యోతి న్యూస్ )**

కోహిర్ మండలం పిచేర్యాగడి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు మరియు పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. సాంస్కృతి కార్యక్రమాలు భాగంగా విద్యార్థులు డాన్సులు, గీతాలు, డ్రామాలు ప్రదర్శించడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ ప్రదర్శనలు వీక్షించి ఆనందించారు .పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్ల సురేష్ మాట్లాడుతూ పదో తరగతి అయిన తర్వాత ఉన్నత చదువులు చదివి మంచిగా స్థిరపడాలని మంచి ప్రవర్తన కలిగి ఉండాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులకు లక్కీ డ్రా ద్వారా బహుమతులను మాజీ విద్యా కమిటీ చైర్మన్ కృష్ణ అందజేయడం జరిగింది. డ్రాలో గెలుపొందిన తల్లిదండ్రులు భారతి, సమాధాన, సారమ్మ బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గురులింగ, వలి, శ్రీమతి ఎల్సి, పద్మయ్య, స్వాతి, శరణప్ప, కుమారి హెప్సిబా పాల్గొన్నారు.

## రూ.6,000 కోట్లతో రాజీవ్ యువ వికాసం!

**–కుడుముల వెంకటేష్**

**పరిగి, మార్చి 18 (ప్రజాజ్యోతి):**



ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పథకం ను 5,00,000 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగులకు సాయం జరుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుడుముల వెంకటేష్ తెలిపారు. మార్చి 15 నుంచి ఏప్రిల్ 5 వరకూ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియలో భాగంగా ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు దరఖాస్తుల పరిశీలన, లబ్ధిదారుల ఎంపిక జూన్ 2వ తేదీన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ జరుతుందని, ఒక్కో లబ్ధిదారుడికి గరిష్ఠంగా రూ.3 లక్షల వరకూ ఆర్థికసాయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాన్ని ఆరులైన యువతీ యువకులు సద్వినియోపరుచు కోగలరని కుడుముల వెంకటేష్ కోరారు.

## జప్తు చేసిన ఇసుక నిలువకు వేలంపాట



**బొంరాస్ పెట్ మార్చి 18 ప్రజా జ్యోతి:**

బొంరాస్ పెట్ మండల పరిధిలోని దుచ్చెర్ల గ్రామంలో రెవిన్యూ శాఖ జప్తు చేసిన15 ట్రాక్టర్ల ఇసుక నిలువను మంగళవారం రోజు వేలంపాట నిర్వహించారు. 6 మంది వేలం దారులు పోటీ పడగా పట్లోళ్ల శ్రీనివాస్ రెడ్డి 29500 రూపాయలకు గాను కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శిరీష గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్లకు చట్టబద్ధత చరిత్రాత్మకమైన ఘటం

-ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన యువజన కాంగ్రెస్ నాయకుడు

తాండూర్ మార్చి 18 ప్రజా జ్యోతి:-



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తు తెలంగాణ అసెంబ్లీలో చట్ట బద్ధత కల్పించేందుకు సాహసం చేసినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సామాజిక వర్గం ప్రజలు ఎల్లవేళలా రుణపడి ఉంటామని తాండూర్ నియోజకవర్గ యువ జన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కావలి సంతోష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రం కూడ చెయ్యలేని సాహసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించి, విద్య ఉద్యోగా రాజకీయాలలో సైతం 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చిన చరిత్ర కల్గిన నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దేశ చరిత్రలోనే ఎవ్వరు చేయలేని విదంగా బీసీ కుల గణన చేసి ఆదర్శవంతంగా నిలిచారన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుంది అనడానికి ఇదే నిదర్శనం అన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి వి జగదీశ్వర్ గౌడ్




శేరిలింగంపల్లి, మార్చ్ 18 (ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలలో అభివృద్ధి పనుల కొరకు నిధుల మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ని కలిసిన శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్ పరిధిలోని కాలనీలలో అభివృద్ధి పనుల కొరకు నిధులు మంజూరు చేయాలని మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డిని వారి కార్యాలయంలో కలవడం జరిగింది. శేరి లింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డి దిశనిర్దేశంలో, గౌరవ ఇంచార్జ్ మంత్రి .దుద్దిల శ్రీధర్ బాబు నేతృత్వంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి పనులు చెప్పటడం జరిగుతుందని,శేరిలింగంపల్లి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు ముఖ్యంగా హాఫీజ్ పెట్/మాదాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో సరైన లైట్లు లేనందువల్ల పాదచారులు, వాహనదారులు రాత్రి పూట చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు, ముఖ్యంగా చాలా ప్రాంతాల్లో ప్రజలు కనెక్టింగ్ రోడు నిర్మాణం చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

# ఈనెల 21 నుండి పదవ తరగతి పరీక్షలు





- జిల్లాలో 69 సెంటర్లలో 12,903 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు
- పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి, మార్చి 18(ప్రజా జ్యోతి):

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలనీ, ఎట్టి పరిస్థితుల్లో పరీక్షా కేంద్రంలోనికి సెల్ ఫోను అనుమతించకూడదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారము క్యాంపు కార్యాలయం నుండి జిల్లాలోని తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంఈఓలు, 10వ తరగతి పరీక్షా కేంద్రాల చీఫ్ సూపర్డెంట్లు మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, ఫ్లైయింగ్ స్క్వార్డ్ ,పోలీస్ స్టేషన్ కస్టోడియన్ లకు వీడియో కాన్ఫరెన్సు ద్వార సూచనలు చేశారు. ఈ సంవత్సరం జిల్లా నుండి బాలురు 6450 మరియు బాలికలు 6453 మొత్తం 12903 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలను రాస్తున్నారని, ఈ పరీక్షల నిర్వహణ జిల్లా వ్యాప్తంగా మొత్తం 69 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడమైనదని అన్నారు.ఇట్టి కేంద్రాల నిర్వహణ మరియు పరిశీలన కొరకు 20 మంది ఎమ్మార్వోలు, 20 మంది ఎంపీడీవోలు, 20 మంది ఎంఈఓ లు, 69 మంది చీఫ్ సూపర్డెంట్, 69 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, 8 మంది పోలీస్ స్టేషన్ కస్టోడియన్స్, 13 మంది రూట్ ఆఫీసర్స్, 69 మంది సెట్టింగ్స్ స్క్వాడ్స్, 10 మంది ఫ్లైయింగ్ స్క్వాడ్స్, 732 మంది ఇన్విజిలేటర్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి విద్యార్థి పరీక్ష రోజు కంటే ముందే తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందుగానే తెలుసుకొని ఉండాలని,ప్రతిరోజు విద్యార్థులు పరీక్ష కేంద్రంకి ఉదయం ఒక గంట ముందుగానే చేరుకోవాలని తెలిపారు. పరీక్ష ఉదయం 9:30 నిమిషాలకు ప్రారంభం అవుతుంది. కావున ఆలస్యంగా వచ్చిన విద్యార్థులకు ఐదు నిమిషాలు సమయం ఇవ్వబడుతుంది అనగా 9:35 వరకు విద్యార్థులకు పరీక్ష కేంద్రంలోనికి అనుమతిస్తారు. ఆ తరువాత వచ్చిన విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించడం ఉండదన్నారు. పరీక్షా కేంద్రంలోనికి ప్రవేశించి ఏ వ్యక్తి దగ్గర కూడా మొబైల్ ఫోన్ ఉండడానికి వీలు లేదన్నారు. ఏఎన్ఎం ల దగ్గర కూడా మొబైల్ ఫోన్ ఉండడానికి వీలులేదు. పరీక్షా కేంద్రం లోనికి ప్రవేశించి వ్యక్తులు అనగా పరీక్ష కేంద్రం సిబ్బంది మరియు స్క్వాడ్స్ తప్ప వేరే ఎవరు ప్రవేశించరాదని ,ప్రతి విద్యార్థిని తప్పకుండా క్షుణ్ణంగా పరీక్షించిన తర్వాత ఎలాంటి మెటీరియల్స్ లేదని నిర్ధారించుకొని కేంద్రంలోనికి అనుమతించాలని తెలిపారు. ముఖ్యంగా బాలురకు మరియు బాలికలకు ప్రత్యేకంగా తనిఖీ చేసే ఉపాధ్యాయులను టీములుగా ఏర్పాటు చేయాలి. నిర్ధారిత సమయానికి కంటే ముందే సిబ్బంది పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. ప్రశ్నా పత్రాన్ని నిర్దేశించిన సమయానికి స్వయంగా సిఎస్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ ప్రతి రూమ్కు తీసుకొని వెళ్లాలి. పరీక్షకు హాజరు కానటువంటి విద్యార్థుల ప్రశ్నాపత్రాలను వెంటనే తీసుకొని వాటిని భద్రంగా దాచి ఉంచాలన్నారు. ఇతరులను ఎవ్వడిని పరీక్ష కేంద్రం లోనికి అనుమతించరాదని అన్నారు. కాంపౌండ్ వాల్ సరిగా లేని పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు సిబ్బందిని అదనంగా నియమించుకోవాలి. సి ఎస్ మరియు డి వో లు ఇన్విజిలేటర్స్ కు పరీక్ష రోజుకు ముందు రోజు కచ్చితంగా సమావేశాన్ని నిర్వహించి స్పష్టమైన, ఖచ్చితమైన ఆదేశాలను ఇవ్వాలి. ప్రతి పరీక్ష కేంద్రం లో కచ్చితంగా మంచినీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా ,లైటింగ్, ఫ్యాన్స్ ఉండేవిధంగా పరీక్ష కంటే ముందు రోజే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పరీక్షలు ప్రారంభమైన తేదీ 21.03 .2025 నుండి పరీక్షలు ముగిసే వరకు 03.04.2025 పదవ తరగతి పరీక్షలకు నియమించబడిన సిబ్బంది ఎవరు కూడా ఎలాంటి సెలవులు వాడుకోకూడదన్నారు.పరీక్ష కేంద్రంలోనికి మధ్యాహ్న భోజన కార్మికులు గాని ఒకే కాంపౌండ్లు ఉన్నటువంటి ఇతర పాఠశాలల విద్యార్థులు గాని సిబ్బంది గాని పరీక్ష ప్రారంభం నుండి పరీక్ష ముగిసే వరకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబడరు. సూచనలను కచ్చితంగా పాటించాలి ఏ విధమైన పొరపాటు జరిగిన కఠినమైన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, స్తానిక సంస్థలు అదనపు కలెక్టర్ సుదీర్, జిల్లా విద్యాధికారి రేణుకా దేవి మండలాల తాసిల్దార్లు, ఎంపీడీవోలు ఎంఈఓ లు, టీఎస్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ లు తదితరులు పాల్గొన్నారు. 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ఎలాంటి సందేహాలు ఉన్న జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగినది. ఇట్టి కంట్రోల్ రూమ్ యొక్క ఫోన్ నెంబర్: 08416 235245. కు కాల్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు.

# సమస్యల పరిష్కారమే ధ్యేయంగా శ్రీరామ్ నగర్ కాలనీలో పాదయాత్ర: నాగేందర్ యాదవ్

- ఫుడ్ స్టాల్స్, పిజి హాస్టల్స్ లలో ఏ ఎం హెచ్ ఓ తో కలిసి ఆకస్మిక తనిఖీలు చేసిన కార్పొరేటర్

శేరిలింగంపల్లి, మార్చ్ 18 (ప్రజాజ్యోతి):



శేరిలింగంపల్లి డివిజన్ లోగల శ్రీరామ్ నగర్ బీ బ్లాక్, సీ బ్లాక్లో నెలకొన్న సమస్యలను తెలుసుకుని పరిక్షరించేందుకు కాలనీలో ఏ ఎమ్ హెచ్ ఓ డాక్టర్.శ్రీకాంత్ రెడ్డి,జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్,వాటర్ వర్క్స్ మేనేజర్ సందీప్ రెడ్డి,తదితర జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి పాదయాత్ర చేపట్టామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.ముఖ్యంగా కాలనీలో రహదారులపై నీరు నిలువకుండా సరైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి మిగిలి ఉన్న రోడ్డు నిర్మాణం చేయాలని, కాలనీలో ఎత్తైన ప్రాంతాలకు మంచీనీరు లోప్రెషర్ సమస్య ఉందని, వంగిపోయిన విద్యుత్ స్తంభాలను ఆధునీకరించాలని వీధి దీపాల ఏర్పాటు రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్ఫార్మార్ను తరలించి కంచే ఏర్పాటు చేయడం,పారిశుధ్య నిర్వహణ వంటి సమస్యలు కార్పొరేటర్ గారి దృష్టికి కాలనీవాసులు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ అన్ని విభాగాల అధికారులతో చర్చించి సమస్యలను వెంటనే పరిక్షరించాలని అదేశించారు.కాలనీలలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిక్షరిస్తానని తెలిపారు. కాలనీల్లో నెలకొన్న సమస్యల పరిక్షరం కోసమే కాలనీల్లో పాదయాత్ర చేస్తున్నానని తెలిపారు. అనంతరం స్థానికంగా ఉన్న పిజి హాస్టల్స్,సూపర్ మార్కెట్స్, రెస్టారెంట్స్ లను ఏ ఎం హెచ్ వో డాక్టర్,శ్రీకాంత్ రెడ్డి తో,జిహెచ్ఎంసీ సంబంధిత వివిధ అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు చేశారు.హైజినిక్ పరిశుభ్రత పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ నగర్ బీ బ్లాక్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్ రావు,సెక్రటరీ క్రాంతి కుమార్,గోపాల్ యాదవ్,సీ బ్లాక్ జనరల్ సెక్రటరీ రాజేందర్ గుప్తా, జైపాల్ రెడ్డి, పివిఎన్ చారీ,ఏ బ్లాక్ ప్రెసిడెంట్ శివ కుమార్, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాస్కో ఫ్యాషన్ వీక్‌లో భారతీయ డిజైనర్లు



Indian Designers Shine at Fourth Moscow Fashion Week


Indian Designers Shine at Fourth Moscow Fashion Week

**శేరిలింగంపల్లి,మార్చి 18 (ప్రజాజ్యోతి):**

మాస్కో ఫ్యాషన్ వీక్‌లో భారతీయ డిజైనర్లు తళుక్కున మెరిశారు. ఈ సృజనాత్మక వేదికలో తమ విశిష్టతను చాటుకున్నారు. ఈ ఈవెంట్ మార్చి 13 నుంచి 18వ తేదీ వరకు మాస్కోలోని మానేజే సెంట్రల్ ఎగ్జిబిషన్ హాల్లో నిర్వహించారు. నాలుగో మాస్కో ఫ్యాషన్ వీక్ రష్యా, అంతర్జాతీయ ఫ్యాషన్ ప్రపంచంలో ఒక ముఖ్యమైన ఈవెంట్‌గా నిలిచింది. ఈ ఫ్యాషన్ వీక్‌లో రష్యా, ఇతర దేశాల డిజైనర్ల తాజా ట్రెండ్స్, వినూత్నతను ప్రదర్శించారు. ఈ షోలో భారతీయ డిజైనర్లు విశేషంగా ఆకట్టుకున్నారు. తమ ప్రత్యేక శైలులు, ప్రపంచ ఫ్యాషన్ రంగానికి చేసిన విశేష కృషి,ఈ ఈవెంట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మాస్కో ఫ్యాషన్ వీక్లో భారతీయ బ్రాండ్ ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఖాదీ - ఖాదీ ఇండియా తమ ప్రత్యేకతను చాటుకుంది. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ సమంత్ చౌహాన్ పాల్గొన్నారు. ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనేది భారత ఫ్యాషన్ వ్యాపార అభివృద్ధిని ప్రోత్సహిస్తూ.. దాని ప్రగతికి కృషి చేసే లాభాపేక్షలేని సంస్థ. ఇది 400 పైగా ప్రముఖ భారతీయ డిజైనర్లను ప్రోత్సహిస్తూ భారతీయ ఫ్యాషన్ రంగానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకు వచ్చేందుకు కృషి చేస్తుంది. ఈసారి 'ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా' మాస్కో ఫ్యాషన్ వీక్‌లో భారతీయ సంప్రదాయ కళాత్మకతను ప్రపంచానికి ప్రదర్శించింది. ప్రముఖ భారతీయ డిజైనర్లు హస్తకళ ద్వారా భారతీయ సంస్కృతి వైభవాన్ని చాటి చెప్పారు. పర్యావరణ హితమైన, మన్నికైన సహజ ఖాదిని ఆధునిక ఫ్యాషన్తో సమ్మిళితం చేస్తూ ప్రత్యేకమైన, ఆకర్షణీయమైన డిజైన్లను ఆవిష్కరించారు. ఈ ప్రదర్శన ద్వారా భారత ఫ్యాషన్ వారసత్వాన్ని మాత్రమే కాకుండా, స్థిరమైన ఫ్యాషన్, నైతిక ఆచరణలను కూడా ప్రపంచానికి తెలియజేశారు. ఇది ఫ్యాషన్ ప్రియులను విశేషంగా ఆకర్షించింది. ఈ మాస్కో ఫ్యాషన్ వీక్‌లో భారతీయ డిజైనర్ల పాల్గొనడం భారతదేశం, రష్యా మధ్య సాంస్కృతిక సంబంధాలను మరింత బలపరుస్తుంది. ఫ్యాషన్ ఒక కళారూపంగా సంస్కృతి, సంప్రదాయాలను పంచుకునే శక్తివంతమైన సాధనం. భారతీయ డిజైనర్లు తమ ప్రత్యేక డిజైన్ మోటిఫ్‌లు, కళాత్మకత మాస్కో వేదికపై ప్రదర్శించడం ద్వారా రష్యన్ ప్రేక్షకులకు భారతీయ సాంస్కృతిక వైభవాన్ని మరింత చేరువ చేసింది. ఈ ఈవెంట్‌కు డిజైనర్లతో కలిసి సుమారు 200 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఫ్యాషన్ సంబంధిత ముఖ్య విషయాల పై లెక్చర్లు, ప్రపంచంలోని తాజా ఫ్యాషన్ ట్రెండ్స్‌పై వివిధ దేశాల షార్ట్ ఫిల్మ్ ప్రదర్శనలు నిర్వహించారు. అర్జెంటీనా, జర్మనీ, మెక్సికో, రష్యా, యునైటెడ్ స్టేట్స్, ఫిలిప్పీన్స్, దక్షిణాఫ్రికా వంటి దేశాల నుంచి వచ్చిన ఫ్యాషన్ షార్ట్ ఫిల్మ్‌ను మాస్కోలోని 'ఆర్ట్‌ప్లే డిజైన్ సెంటర్'లో 'వరల్డ్ ఫ్యాషన్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్' లో ప్రదర్శించారు. నాలుగో మాస్కో ఫ్యాషన్ వీక్నా లుగో మాస్కో ఫ్యాషన్ వీక్ ఫ్యాషన్ రంగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈవెంట్‌లలో ఒకటి. ప్రతి సంవత్సరం వేలాది మంది అతిథులను ఆకర్షిస్తుంది. ఈ ఈవెంట్ కొత్త కలెక్షన్లు, విద్యా కార్యక్రమాలు, సాంస్కృతిక ఈవెంట్‌లు కోసం ఒక ప్రధాన వేదికను అందిస్తుంది. ఈ ఫ్యాషన్ వీక్ ముఖ్యంగా ఫ్యాషన్ పరిశ్రమ అభివృద్ధికి దోహదపడుతుంది. రష్యన్ డిజైనర్లకు అంత ర్జాతీయ గుర్తింపు తీసుకురావడంలో సహాయపడుతుంది. వ్యాపార సంబంధాలను బలోపేతం చేస్తుంది. ఫ్యాషన్‌ను ప్రజాదరణ పొందేలా చేస్తుంది. ఈ ఈవెంట్ స్థానిక, అంతర్జాతీయ డిజైనర్లు, వ్యాపార నిపుణులు, పరిశ్రమ ప్రముఖులు కలిసి తమ అనుభవాలను పంచుకునే ఒక గొప్ప వేదికగా నిలిచింది.

# ఎమ్మెల్సీ అంజిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి, మార్చ్ 18 (ప్రజాజ్యోతి):**



కరీంనగర్ - నిజామాబాద్ -మెదక్-ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజి రెడ్డి ని కలిసి అభినందనలు తెలియజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్. మొన్న జరిగిన కరీంనగర్- నిజామాబాద్ -మెదక్-ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపొందిన శాసన మండలి సభ్యులు చిన్నమైల్ అంజిరెడ్డిని,వారి సతీమణి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ని రామచంద్రపురం లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిఅభినందనలు తెలియజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి ప్రజలు మద్దతు గణ నీయంగా పెరుగుతుందని, అందుకు నిదర్శనం మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అంజిరెడ్డి గారు, కొమరయ్య గారు గెలుపెనని అన్నారు, రాష్ట్రంలో ప్రజా సమస్యల పై గళం విప్పిందుకు మరో రెండు గొంతుకలు కలిసాయన్నారు ,అంజిరెడ్డి గారు ఎప్పుడు పోరాట యోదు లేనని, యువత తరపున పోరాటం చేసి వారికి రావల్సిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చేలా చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షులు రాంరెడ్డి, భోపాల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి సీతారామరాజు, మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, సీనియర్ నాయకులు రాజిరెడ్డి, గుండు గణేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అంతరిక్షం నుంచి క్షేమంగా తిరిగి రావాలని విద్యార్థుల ప్రదర్శన




**ముషీరాబాద్, మార్చి 18 (ప్రజా జ్యోతి) :**

సుమారు 8 నెలల పాటు అంతరిక్షంలో చిక్కుకుపోయిన సునీత విలియం, భారీ విల్మోర్ లను ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు తిరిగి భూమికి స్వాగతించే అద్భుత బ్యానర్లను మంగళవారం ప్రదర్శించారు.వారు సురక్షితంగా తిరిగి రావడానికి స్పేస్ ఎక్సచేసిన చారిత్రాత్మక ప్రయత్నాలను గౌరవిస్తూ విద్యార్థులు, అధ్యాపకులు ఈ అద్భుత అంతరిక్ష యాత్రను వీక్షించడానికి ఎదురుచూస్తున్నారని స్కూల్ కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్ తెలిపారు. వ్యోమగాముల పట్టుదలను, ధైర్యాన్ని వారు ప్రశంసించారు. స్పేస్ ఎక్స్ ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు అకుంఠిత ప్రయత్నాల వల్ల రెస్క్యూ నౌక వలన ఇది సాధ్యమైనదని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు అంతరిక్ష పరిశోధనల పురోగతి గురించి, శాస్త్ర సాంకేతిక రంగాలను ఎంచుకోవడానికి ఇటువంటి సంఘటనలు వారిని ప్రేరేపించే విధంగా ఉన్నాయని వారు ఉత్సాహంతో తెలియజేశారు. యువ అభ్యాసకులలో అంతరిక్ష శాస్త్రం పట్ల ఉత్సుకతను పెంచడానికి ఈ పాఠశాల ఒక నిదర్శనంగా నిలిచింది. ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన బ్యానర్లతో విద్యార్థుల తల్లిదండ్రులు సెల్ఫీలు దిగి వ్యోమగాములతో కలిసి ఉన్నట్లుగా అనుభూతులను పొందుతున్నారు.

# నిరుద్యోగులు యువ వికాస పథకాన్ని ఉపయోగించుకోవాలి




**హైదరాబాద్, మార్చి 18 (ప్రజా జ్యోతి) :**

యువ వికాస పథకాన్ని ఉపయోగించుకుని యువత ఉపాధి కల్పించుకోవాలని బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నిరుద్యోగ యువతకు వినూత్న పథకాలు ప్రవేశపెట్టాలని చేస్తున్న కృషిలో భాగంగా 'రాజీవ్ యువ వికాసం' అనే వినూత్న కార్యక్రమాన్ని అమల్లోకి తేవడం హర్షణీయం అని పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడానికి రాజీవ్ యువ వికాస్ పథకం ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ పథకం కింద నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించడానికి బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ రుణం మంజూరు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు అకౌంట్ నెంబర్, పాస్పోర్ట్ ఫోటో మొబైల్ నెంబర్లు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ నిరుద్యోగులకు, యువ వికాసానికి మార్చి 17 నుండి ఏప్రిల్ 4 వరకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని అన్నారు. ఏప్రిల్ 6 నుండి 30 వరకు లబ్ధిదారుల ఎంపిక యూనిట్ల కేటాయింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. క్యాటగిరి 1లో లక్ష వరకు రుణం 80 శాతం రాయితీ, క్యాటగిరి రెండు లో రెండు లక్షల వరకు సహాయం 70 శాతం రాయితీ, మూడవ కేటగిరిలో మూడు లక్షల వరకు సహాయం 60 శాతం రాయితీ, కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో టిపిసిసి ఓబిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంటి విక్రమ్ యాదవ్, ఓబీసీ సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ దేశ బోయిన రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీని పరిశీలించిన అధికారులు



రాయికోడ్ మార్చి 18 (ప్రజా జ్యోతి)

మండల కేంద్రంలో గల హరితహార నర్సరీలను మంగళవారం ఏపిడి రాజు, పిఏ వరప్రసాద్,ఎంపీడీవో షరీఫ్, ఏపీఓ రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హరితహారం లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు ఉండాలని మండల పంచాయతీ కార్యదర్శినిలకు సూచించారు. నర్సరీలో పెరుగుతున్న పిచ్చి మొక్కలన్నిటిని తొలగించి, మొక్కల సంరక్షణ సక్రమంగా నిర్వహించాలని, మొక్కల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. మొక్కలను సంరక్షించితే అవి మనల్ని రక్షిస్తాయని తెలిపారు. అందువలన ప్రతి ఒక్కరు మొక్కలు నాటే విధంగా చూడాలని సూచించారు. ఫీల్డ్ అసిస్టెంట్ యాదవులు తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ లేబర్ సెల్ కార్యదర్శిగా శరగడం నర్సింగ రావు నియామకం



కుత్బుల్లాపూర్ మార్చ్ 18(ప్రజా జ్యోతి)

పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , చైర్మన్ రాంబాగ్ ప్రకాశ్ గౌడ్ మరియు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి టీపీసీసీ లేబర్ సెల్ కార్యదర్శి గా శరగడం నర్సింగ రావు నియమించిన సందర్బంగా వారికీ ధన్య వాదాలు తెలియజేస్తూ ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మధ్యదాపూర్వకంగా కలవగా హన్మంతన్న శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు

## ఆశలకు పిక్సిడ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని బాలానగర్ ఏమార్వోకీ వినతిపత్రం ఇచ్చిన సీఐటీయూ

**- సీఐటీయూ సీనియర్ నాయకులు బిన్ సుదర్శన్**

బాలానగర్, మార్చి 18 (ప్రజా జ్యోతి) :




కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమం లో సీఐటీయూ సీనియర్ నాయకులు బిన్ సుదర్శన్ పాల్గొని అయన మాట్లాడుతు ఆశల జీతాలు పెంచాలని, ఈ అసెంబ్లీ సమావేశంలో బడ్జెట్ కేటాయించి ఆశలకు ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని అన్నారు. ఆశలకు ఇఎస్ఐ, పిఎస్‌లు కల్పించా లని మాట్లాడారు. అనంతరం ఎంఆర్వోకు వినతిపత్రం సమర్పిం చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అనిత, సబియా, ఆశలు సంతోష్ భాయ్, కవిత, విజయ లక్ష్మి, సుమలత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పై BJP విమర్శలు

కోహెడ, మార్చి 18(ప్రజా జ్యోతి):

పేద మధ్యతరగతి కుటుంబాలు ఎన్నో కష్టాలు పడి కొనుగోలు చేసిన ప్లాట్లపై కాంగ్రెస్ ప్రభుత్వం (లేఔట్ రెగ్యులర్‌ట్కజేషన్ స్కీమ్) పేరుతో భారం వేస్తోందని BJP సిద్ధిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ ఖమ్మం వేంకటేశం ఆరోపించారు. మంగళవారం ఆయన కోహెడలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ, గతంలో BRS ప్రభుత్వం LRS ప్రవేశపెట్టినప్పుడు తీవ్రంగా వ్యతిరేకించిన PCC మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు అదే పాలసీని అమలు చేస్తూ ప్రజలను దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రజలపై భారం పెంచుతున్న ప్రభుత్వం ఖమ్మం వేంకటేశం మాట్లాడుతూ, గతంలో BRS హయాంలో LRS కింద రూ. 1000 చెల్లించిన వారి ప్లాట్లను రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ శాఖల అధికారులు పరిశీలించి నివేదికలు రూపొందించారని తెలిపారు. ఇప్పుడు పంచాయతీ కార్యదర్శులు ఒక్కో గుంటకు రూ. 10,000 నుంచి రూ. 20,000 వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.

**ఇంటి పర్మిషన్ ఉన్నవారికి మళ్లీ LRS భారం**

ఇంటికి అనుమతి తీసుకున్న కుటుంబాలు ఇప్పటికే లక్షల రూపాయలు చెల్లించినా మళ్లీ LRS పేరుతో డబ్బులు వసూలు చేయడం దారుణమని విమర్శించారు. ఇది ప్రజా ప్రభుత్వంనా లేక ప్రజలపై భారంగా మారిన ప్రభుత్వంనా? అంటూ ప్రశ్నించారు.



**ఉద్యమానికి సిద్ధమవుతున్న BJP**

సాధారణ మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం పెంచడాన్ని తాము సహించబోమని స్పష్టం చేసిన ఖమ్మం వేంకటేశం, LRS పేరుతో ప్రజలను దోచుకోవడం తక్షణమే ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున BJP ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. పంచా యతీ కార్యదర్శులు తరచుగా డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చేయడం తక్షణమే నిలిపి వేయాలని డిమాండ్ చేశారు.

# ప్రాణాలిస్తాం.. భూములు మాత్రం ఇవ్వలేం భూములు ఇవ్వమంటూ రైతుల నిరసన గళం





**- ఆర్డిఓ, తహసిల్దార్ కు మొండి గౌరెల్లి రైతుల వినతి**
**- ఆర్డిఓ కార్యాలయం ముందు రైతుల బైఠాయింపు**
**- కార్యాచరణ మేరకు రైతుల నిరసన, ఆందోళన**
**- పారిశ్రామిక పార్కుకు రాష్ట్ర ప్రభుత్వ భూ సేకరణ**
**- భూ సేకరణ నోటిఫికేషన్ వెనక్కి తీసుకోవాలి**
**- మరో లగచర్ల ఉద్యమానికి సిద్ధమవుతామన్న రైతులు**

యాచారం, మార్చి 18 (ప్రజాజ్యోతి):

రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక పార్కు కోసం భూసేకరణ నిమిత్తమై నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో ససేమిరా సెంటు భూమి కూడా ఇచ్చేది లేదంటూనే మొండి గౌరెల్లి రైతులు పార్టీలకు అతీతంగా రూపొందించుకున్న కార్యాచరణ ప్రకారం ఆర్డీవో ముందు ధర్నా, నిరసనకు దిగారు. మొండి గౌరెల్లిలో మంగళవారం రైతులు మొదట గ్రామంలో సమావేశం నిర్వహించి అనంతరం తహసిల్దార్, ఆర్డీఓకు వినతి అందజేశారు. ఆర్డీవో ముందు 100 మందికి పైగా రైతులు బైఠాయించి పెద్ద ఎత్తున భూములు ఇవ్వమని తమ నిరసన గళం వినిపించారు. ప్రాణాలు ఇస్తాం కాని భూములను మాత్రం ఇచ్చేది లేదన్నారు. మొండి గౌరెల్లిలో పలు సర్వే నెంబర్లలో 821 ఎకరాల్లో పట్టా, అసైన్డ్ సైన్డ్ భూముల భూసేకరణకై నోటిఫికేషన్ వెలువడడంతో రైతులంతా ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యామని పేర్కొన్నారు. 821 ఎకరాల్లో దళిత, బీసీ, సామాజిక వర్గానికి చెందిన వారే ఉన్నారని తాత ముత్తాతల నుంచి ఆకుకూరలు, కూరగాయలు, వరి ఇతర పంటల్ని సేద్యం చేసుకుని జీవనం కొనసాగిస్తున్నామని అన్నారు. సాగకు యోగ్యమైన భూములను సేకరించి పార్కులు ఏర్పాటు చేస్తామంటే తమ భూముల్ని ఇచ్చేది లేదంటూనే తెగేసి చెప్పారు. మరోపక్క రైతుల అభిప్రాయం సేకరణ లేకుండానే భూసేకరణ ఏమిటని ప్రశ్నించారు. బలవంత భూ సేకరణకు పాల్పడితే అధికారులను నిలదీసి అడ్డుకుంటామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో భూములు ఇచ్చేది లేదని అవసరమైతే ప్రణాలిస్తాం అంటూ రైతులు తమ ఆగ్రహాన్ని కట్టలు తెంచుకున్నారు. ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ వెంటనే రద్దు చేసేలా తమ ఆవేదనను తెలియజేయాలని ఆర్డిఓను రైతులు విన్నవించారు. లేదంటే మరో లగచర్ల ఉద్యమానికి తామంతా సిద్ధంగా ఉన్నామని రైతులు హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు అంజయ్య యాదవ్, బండి మీద కృష్ణ, రైతులు మేకల యాదగిరి రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, తాండ్ర రవీందర్, కోలన్ బుచ్చిరెడ్డి, మాదం జంగయ్య తదితర రైతులు పాల్గొన్నారు.

# రెండు లారీల రేషన్ బియ్యం పట్టివేత..

**- లారీ డ్రైవర్ల పై కేసు నమోదు. అక్రమ రవాణాపై నిఘ. సీఐ చంద్రశేఖర్ రెడ్డి.**

కల్హే ర్ 18.మార్చ. ప్రజా జ్యోతి




సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్‌లో రెండు లారీల్లో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని కల్హేర్ మండల కేంద్రం జాతీయ రహదారి 161 పై కల్హేర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేష్ వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సందర్భంగా నాందేడ్ నుంచి బీదర్ వెళుతున్న లారీల పై అనుమానం వచ్చి లారీలను తనిఖీ చేయగా అందులో రేషన్ బియ్యం ఉన్నట్టు గమనించడం జరిగింది నారాయణఖేడ్ సివిల్ సప్లై రెవెన్యూ డిప్యూటీ తహసిల్దార్ మహేష్ మరియు విజయలక్ష్మి అధికారులు సమక్షంలో పంచ నామ నిర్వహించి మంగళవారం. రేషన్ బియ్యంతో ఉన్న లారీలను నారాయణఖేడ్లోని సివిల్ సప్లై గోదాంకు తరలించారు. ఇద్దరు లారీ డ్రైవర్లను కల్హే ర్ పోలీసుల ఆదినంలో తీసుకోవడం జరిగింది. రేషన్ బియ్యం తరలింపు పై కేసు నమోదు చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి కల్హే ర్ మండల స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ తెలిపారు అక్రమంగాఎవరైనా రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని .ప్రజలకు చెందాల్సిన బియ్యం అక్రమ మార్గం ద్వారా అమ్ముకోవడం రవాణా చేయడం వంటి చర్యలు చేయడం చట్టరీత్యా నేరమని వారిని ఉపేక్షించబోమని సి.ఐ చంద్రశేఖర్ రెడ్డి హెచ్చరించారు.

# కార్మిక కర్షక కష్టజీవులకు అండ ఎర్రజెండా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి

**– ఎన్కెపల్లి చౌరస్తాలో రేపరెపలాడిన ఎర్రజెండా**

**చేవెళ్ల మార్చి 18(ప్రజా జ్యోతి):**

కార్మిక కర్షక కష్టజీవులకు అండగా ఎర్రజెండా ఉంటుందని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి అన్నారు. సిపిఐ పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు అవుతున్న తరుణంలో చేవెళ్ల మండల పరిధిలోని ఎన్కెపల్లి చౌరస్తాలో మంగళవారం పార్టీ సీనియర్ నాయకులు సుభాన్ రెడ్డి అధ్యక్షతన సిపిఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ... దేశంలో 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 సంవత్సరాల్లో అడుగుపెడుతున్న ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు. కార్మికులకు కర్షకుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసిన గొప్ప చరిత్ర సిపిఐ పార్టీకి దక్కుతుందన్నారు. పేద ప్రజల కోసం పోరాడే పార్టీ ఏదైనా ఉంది అంటే అది సిపిఐ పార్టీ అని అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులపై మహిళలపై దాడులు పెరిగాయని హిందుత్వం పేరుతో మతోన్మాదాన్ని రెచ్చగొట్టి కులాల మధ్య ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. దేశంలో రోజురోజుకీ పేదరికం నిరుద్యోగం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్కెపల్లి చౌరస్తా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్ గా భానూరి సుభాన్ రెడ్డి, ఏఐటీయూసీ కన్వీనర్ గా డాక్టర్ శౌరీలు,



మహిళా సంఘం కన్వీనర్ గా అరుణ, గ్రామ కార్యదర్శిగా బాలరాజ్ గౌడ్, జంగయ్య పెంటయ్య యాదయ్య కృష్ణ చార్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి సత్తిరెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బుల్, బి కే యం యు జిల్లా అధ్యక్షుడు అంజయ్య, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, వెంకటమ్మ, యశోద సుగుణమ్మ యాదగిరి యాదయ్య పెంటయ్య బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ మటన్ అండ్ చికెన్ షాప్ యజమానుల సంఘం బాలానగర్ సీఐతో సమావేశం

**– పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**– బాలానగర్ సీఐ నర్సింహా రాజు**

**బాలానగర్, మార్చి 18 (ప్రజా జ్యోతి) :**

బాలానగర్‌లో నూతనంగా ఏర్పడిన మటన్ అండ్ చికెన్ షాప్ యజమానుల సంఘం సోమవారం బాలానగర్ సీఐ నర్సింహా రాజును వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మహమ్మద్ జహంగీర్, సీఐ నర్సింహా రాజును శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం, సంఘం అధ్యక్షుడు జహంగీర్ అధ్యక్షతన, సీఐ నర్సింహా రాజుతో సంఘం సభ్యులు పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు, షాపుల ఆవరణలో పరిశుభ్రత పాటించడం, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు యొక్క ప్రాముఖ్యత, ప్రభుత్వం ఆమోదించిన సరైన



తూనికలు, కొలత పరికరాలను మాత్రమే ఉపయోగించడం, ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించడం వంటి ముఖ్యమైన సూచనలు చేశారు. ఈ సమావేశంలో సంఘం సభ్యులు ఏండి. ఇక్రాముద్దీన్, ఏండి. నసీర్, ఏండి. సలీం, ఏండి. మాకబూల్, ఏండి. రఫీక్, ఏండి. అంజాత్, ఏండి. ఇలియాస్, ఏండి. ఖలీం, ఏండి. మునవార్, ఏండి. బాబా, ఏండి. సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మాసిటీని వ్యతిరేకిస్తూ కలెక్టరేట్‌కు పాదయాత్ర సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

**– పాదయాత్రను పార్టీ శ్రేణులు, రైతులు జయప్రదం చేయాలి**

**– ఈ నెల 27న మేడిపల్లిలో పాదయాత్ర ప్రారంభ సభ**

**– పాల్గొననున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం**

**– సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**


**యాచారం, మార్చి 18 (ప్రజాజ్యోతి):**



ఎన్నికల ముందు ఫార్మా రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రైతుల శ్రేయస్సు దృష్ట్యా ఫార్మాసిటీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ నెల 27, 28న ఫార్మా రైతుల సమస్యల పై చేపట్టనున్న చలో కలెక్టరేట్, కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని రైతులకు యాదయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఫార్మాసిటీలో భూమి కోల్పోయిన రైతులకు ఉద్యోగంతో పాటు ఎకరాకు 800 గజాల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 27 మేడిపల్లిలో పాదయాత్ర ప్రారంభమవుతుందని ప్రారంభ సభకి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పాల్గొననున్నారని చెప్పారు. పార్టీశ్రేణులు, కార్యకర్తలు, రైతులు, ఫార్మా రైతులు అధిక సంఖ్యలో పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మండల కార్యదర్శి ఆ ల్లంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు పి. అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బ్రహ్మయ్య, ఏ. జంగయ్య, చందు నాయక్, మండల కమిటీ నాయకులు పెద్దయ్య, కె. జగన్ పి వెంకటయ్య, తావు నాయక్, లాజర్, జంగయ్య, పద్మ, విప్లవ్ కుమార్, బాల్ రాజు పాల్గొన్నారు.

# బస్తీ సమస్యలపై దృష్టి సారించి సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలి

**– కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్**




**బాలానగర్, మార్చి 18 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గంలో ఉన్న బస్తి సమస్యలపై ప్రతి ఒక్క కార్యకర్త దృష్టి సారించి ఆ సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. ఫతేనగర్ డివిజన్ పరిధిలో దీన్ దయాల్ నగర్ బస్తీ అసోసియేషన్స్ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో అధ్యక్షుడిగా విజయభాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా హరిప్రసాద్, స్థానిక ప్రజలు అధిక మెజారిటీతో గెలిపించారు. బస్తీ ఎన్నికలలో గెలుపొందిన విజయ భాస్కర్ రెడ్డి, హరిప్రసాద్ కుకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారితో బండి రమేష్ మాట్లాడుతూ బస్తి సమస్యల అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టి దీన్ దయాల్ నగర్ ను మంచిగా తీర్చిదిద్దాలని బస్తి వారి అందరితో సమైక్యంగా కలిసి ఉండాలని బండి రమేష్, సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, గోవింద్ ,శివా చౌదరి, రమణ, భరత్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ సంఘాలు కాలనీల అభివృద్ధికి పట్టుకొమ్మలు

**–ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్**



**కూకట్ పల్లి, మార్చి 18 (ప్రజా జ్యోతి) :**

సంక్షేమ సంఘాలు కాలనీల అభివృద్ధికి పట్టుకోమని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తుమ్ శ్రావణ్ కుమార్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో స్నేహపూర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల లో అధ్యక్షుడిగా వినోద్ యాదవ్, అసోసియేషన్ సభ్యులతో కలసి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ వారిని శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు మాట్లాడుతూ స్నేహపురి కాలనీ వాసులకు ఓపెన్ నాళా సమస్య నుండి విముక్తి కల్పించామని,కొత్తగా వచ్చిన కమిటీ కాలనీ అభివృద్ధి కొరకు మరింత పాటు పడాలని, అందుకోసం ఎప్పటి లాగానే తమవంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, చలమా రెడ్డి, శ్రీనివాస్, దశరథ్, రాము, నారాయణ రావు, ముస్తక్, వసీం, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు తల్లపల్లి చంద్రయ్య**

చేవెళ్ల మార్చి 18(ప్రజా జ్యోతి):



ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మార్పీ ఎస్ గ్రామ అధ్యక్షుడు తల్లపల్లి చంద్రయ్య అన్నారు. మంగళవారం ఆయన ప్రజాజ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ చేవెళ్ల మునిసిపాలిటీ పరిధిలోని దామరగిద్ద వార్డు గ్రామ పంచాయతీ కార్యాలయంలో మార్చి 20వ తేదీ గురువారం యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. కావున గ్రామ ప్రజల ందరూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ప్రతిఒక్కరూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకొని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలన్నారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో అన్ని రకాల టెస్టులు చేసి ఉచిత మందులు పంపిణీ చేస్తారని తెలిపారు.

## సంగారెడ్డి జిల్లా భరోసా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**పోక్సో, అత్యాచార కేసులలో బాధిత మహిళలను హక్కు చేర్చుకొని, వారిలో ధైర్యాన్ని నింపాలి**

**భరోసా సిబ్బంది సేవలను అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్**




సంగారెడ్డి ,మార్చ్ 18, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-

సంగారెడ్డి జిల్లా భరోసా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ మంగళవారం నాడు ఆకస్మిక తనిఖీ చేశారు. భరోసా కార్యాలయం లో కౌన్సిలింగ్ రూమ్, మెడికల్ రూమ్, లీగల్ సపోర్ట్ రూమ్, వీడియో కాన్ఫరెన్స్ రూమ్ మరియు రికార్డ్ లను తనిఖీ చేశారు. భరోసా కేంద్రం ప్రారంభమైన నాటి నుండి పోక్సో, అత్యాచార కేసులలో బాధిత మహిళలకు అందించిన సేవలను, నిర్వహించిన కౌన్సిలింగ్స్, మరియు భరోసా సిబ్బంది నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. పోక్సో, అత్యాచార మరియు ఇతర మహిళా సంభందిత కేసులలో భాదితులను హక్కు చేర్చుకొని వారిలో ధైర్యాన్ని నింపాలని అన్నారు. భాదిత మహిళను వెన్నంటి ఉంది వారికి అందించవలసిన మెడికో లీగల్ సేవలను సత్వరమే అందేలా చూడాలని అన్నారు. అవసరమైన కేసులలో హోమ్-విజిట్ చేసి కౌన్సిలింగ్ నిర్వహించాలని అన్నారు. మహిళా సంభందిత నేరాల గురించి వివిధ స్కూల్స్, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తదితర ఉమెన్ సేఫ్టీ అంశాల గురించి అవగాహన కల్పించాలని అన్నారు. భరోసా సిబ్బంది పనితీరు బాగుందని, వారు అందించిన సేవలను అభినందిస్తూ.. డ్యూటిపరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్య ఉన్న నేరుగా నా దృష్టికి తీసుకురాలని సూచించారు. ఈ విజిటింగ్ నందు సంగారెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్, భరోసా కో-ఆర్డినేటర్ దేవలక్ష్మి, భరోసా సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

**- కోహిర్ మండలం పిచేర్యాగడి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు**

**- విద్యార్థిని, విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఉన్నత శిఖరాలను అధిరోహించాలి**

**- ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్లోళ్ల సురేష్**

కూకట్ పల్లి, మార్చి 18 (ప్రజా జ్యోతి) :




విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పటోళ్ల సురేష్ అన్నారు. మంగళవారం కోహిర్ మండలం పిచేర్యాగడి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో సాంస్కృతి కార్యక్రమాలు భాగంగా విద్యార్థులు డాన్సులు, గీతాలు, డ్రామాలు ప్రదర్శించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ ప్రదర్శనలు వీక్షించి నేత్రానందం పొందారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్లోళ్ల సురేష్ మాట్లాడుతూ పదో తరగతి అయిన తర్వాత ఉన్నత చదువులు చదివి మంచిగా స్థిరపడాలని మంచి ప్రవర్తన కలిగి ఉండాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులకు లక్కీ డ్రా ద్వారా బహుమతులను మాజీ విద్యా కమిటీ చైర్మన్ శ్రీకృష్ణ అందజేశారు. డ్రాలో గెలుపొందిన తల్లిదండ్రులు భారతి, సమాధాన, సారమ్మ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గురులింగ, ,శ్రీ వలి, శ్రీమతి ఎల్సి, శ్రీ పద్మయ్య, స్వాతి, శరణప్ప, కుమారి, హెప్సిబా తదితరులు పాల్గొన్నారు

## గుట్టను తొవ్వేస్తాం మట్టిని అమ్మేస్తాం..ఇది మా మట్టి వ్యాపారం..






**- లింగాపూర్ లో అడ్డగోలుగా మట్టి దందా**

**- ఎవ్వరికి చెప్పిన ఏమి చేయలేరంటూ వ్యాపారుల హెచ్చరికలు!**

**- రాత్రి అయ్యిందంటే చాలు లింగాపూర్ గుట్టలో వాహనాల మోత..**

శామీర్ పేట్, మార్చి18,(ప్రజాజ్యోతి)

ఇది మా గుట్ట.. మేము తొవ్వుకుంటాం అమ్ముకుంటాం వ్యాపారం చేస్తాం ఎవరికి ఫిర్యాదు చేసిన ఏమి చేయలేరు. ఇది మా దందా.. ఇది మా స్టైల్ అంటూ లింగాపూర్ గ్రామంలో మట్టి వ్యాపారస్తులు రెచ్చి పోతున్నారు. చీకటి పడిందంటే చాలు అక్రమంగా మట్టిని తీస్తూ టిప్పర్ల ద్వారా రియల్ వెంచర్ల అభివృద్ధి కోసం మట్టిని తరలిస్తున్నారు. గత కొన్ని రోజులుగా యదేచ్చగా మట్టి దందా కొనసాగుతున్న సంబంధిత శాఖల అధికారులు కనీస చర్యలు తీసుకోవడం లేదని వాపోతున్నారు. మేడ్చల్ జిల్లా మూడుచింతల పల్లి మండలం లింగాపూర్ తాండ రెవిన్యూ పరిధి (శిల్పా వెంచర్) సమీపంలో ఉన్న గుట్టలను సైతం తవ్వి మట్టిని తరలించుకెళ్తున్నారు. ఈ తతంగం నిత్యం కళ్ళముందే జరుగుతున్నా, గుట్టలన్నీ కరిగిపోతున్న సంబంధిత రెవెన్యూ, మైనింగ్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మట్టి దోపిడీ పై పాత్రికేయులు అధికారులను వివరణ కోరినప్పుడు మాత్రం వారి హెచ్చరికలతో మట్టి మాఫియా రెండు రోజులు తరలింపు పనులకు బ్రేక్ చేస్తున్నారు. ఆ తర్వాత మళ్లీ యధా విధిగా మట్టి తవ్వకుపోతున్నారు. గ్రామ రెవెన్యూ పరిధిలో అక్రమంగా మట్టిని తరలిస్తూ, సొమ్ము చేసుకుని సహజ సంపదను నష్టం చేసు న్నారని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై రెవిన్యూ అధికారులు దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి స్పందన లేదని, మమ్మల్ని ఎవరు ఆపుతారు. అనే రీతిలో మట్టి వ్యాపారస్తులు ప్రవర్తిస్తూ అక్రమ దందాకు తెర లేపారని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని, మట్టి వ్యాపారానికి వినియోగిస్తున్న వాహనాలను సీజ్ చేసి, కేసులు నమోదు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## పేద విద్యార్థులకు జె.వి.ఆర్ సంఘం అండగా ఉంటుంది - జెవి రాములు

ఇబ్రహీంపట్నం, మార్చ్ 18(ప్రజా జ్యోతి):




పేద విద్యార్థులకు జేవిఆర్ సంఘం ఎల్లవేళలా అండగా ఉంటుందని జె.వి రాములు అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవం సందర్భంగా ఆయన ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ వార్షికోత్సవం జరుపుకోవడం వలన విద్యార్థుల్లో దాగి ఉన్న కళా నైపుణ్యాలు వెలికి వస్తాయన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఇతర రంగాలలో కూడా ప్రావీణ్యం కల్పించి వారిని ఉత్తములుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు యాజమాన్యాలు పాటుపడాలని పిలుపునిచ్చారు. నేటి బాలలే రేపటి పౌరులని, చెడు వ్యసనాలన్నిటికి దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనానికి ఉపయోగపడే ప్లేట్లను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, పిఆర్టియు రాష్ట్ర మరియు జిల్లా నాయకులు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఎం శేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, స్వామి,రాజేష్,కుమార్,చైతన్య,సంజయ్ గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

# నిమ్జ్ భూసేకరణ పనులు వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**- నిమ్జ్ పూర్తయితే జిల్లాలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు**
**- కలెక్టరేట్ లో రెవిన్యూ,నిమ్జ్ ప్రత్యేక అధికారితో భూసేకరణ పై కలెక్టర్ సమీక్ష**



సంగారెడ్డి, మార్చ్ 18, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిమ్జ్ ఏర్పాటు కోసం అవసరమైన భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో నిమ్జ్ ప్రత్యేక అధికారి రాజు, జహీరాబాద్ ఆర్డీవో, తహసిల్దార్ లతో కలెక్టర్ నిమ్జ్ భూసేకరణ పై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిమ్జ్ ఏర్పాటుతో మారుమూల ప్రాంతాలైన జహీరాబాద్ నియోజకవర్గాల రూపురేఖలు మారిపోతాయి అన్నారు. నిమ్జ్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం నిమ్జ్ ఏర్పాటుకు భూములు ఇచ్చిన వారికి నష్టపరిహారం అందించే కార్యక్రమాలు చేపట్ట నున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విషయంపై ఆయా గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించి భూ సేకరణ ప్రక్రియ వేగవంతం అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటివరకు ఆయా మండలాలలో గ్రామాల వారీగా చేసిన భూసేకరణ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఎంత సేకరణ చేయాల్సి ఉంది అన్న వివరాలను కలెక్టర్ ఆయా మండలాల రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని గ్రామాలలో ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ పనులు వేగవంతంగా చేసి నిమ్జ్ ప్రాజెక్టు సకాలంలో ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఆర్డిఓ రామ్ రెడ్డి, తహసిల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మొయినాబాద్ మున్సిపల్ కార్యాలయలో మాట్లాడుతున్న కమిషనర్ మహ్మద్ ఖాజా మొయిజుద్దిన్





**- లీకేజీలు ఉంటే తక్షణమే పరిష్కారం చేయాలి**
**- నీటి సమస్యను పరిష్కరించాలి**
**- నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు**
**- మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ మహ్మద్ ఖాజా మొయిజుద్దిన్**

మొయినాబాద్ మార్చి18(ప్రజా జ్యోతి)

వచ్చే వేసవిలో గ్రామాల్లో నీటి సమస్యలు వస్తే వెంటనే పరిష్కరించాలని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు అని మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ మహ్మద్ ఖాజా మొయిజుద్దిన్ హెచ్చరించారు. మొయినాబాద్ మున్సివల్ పరిధిలోని పెద్దమంగళారంలో ఆయన మగళవారం వాటర్ సిబ్బంది సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వచ్చే వేసవి కాలంలో నీటి సమస్య తీవ్ర ఉండే అవకాశం ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని సిబ్బంది పనిచేయాలని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నీటిని వృథా చేసే వారిపై చర్యలు కూడా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎక్కడ నీటి సమస్యలు ఉన్న సిబ్బంది వెంటనే స్పందించి పరిష్కరించాలి. ప్రతివారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఎక్కడ ఏ ఇబ్బంది ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. అధికారులకు ప్రజలకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పరిధిలోని వాటర్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# నిరంతర సాధన, పట్టుదల వల్ల ఉత్తమ ఫలితాలు

**- యువజన సంఘాల నాయకులు విప్లవ్ కుమార్**
**- పది విద్యార్థులకు వీడ్కోలు, పరీక్ష ప్యాడ్లు పంపిణీ**
**- లక్ష్యం సిద్ధించేలా ప్రణాళిక బద్ధంగా చదవాలి**



యాచారం, మార్చి 18 (ప్రజాజ్యోతి):

త్వరలోనే ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు నిరూపమానమైన ఉత్తమ ఫలితాలను సాధించాలని టీచర్లు పేర్కొన్నారు. కొత్తపల్లి జెడ్పి హైస్కూల్లో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సమావేశంలో పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు యువజన సంఘాల ఆధ్వర్యంలో నాయకులు కె విప్లవ కుమార్, పోలేశివ పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పాఠశాల దశలోని విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకోవాలని లక్ష్యాలు సిద్ధించేలా నిరంతర సాధన పట్టుదలతో ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నంత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. తమ వంతు సహాయ సహకారాలు వెన్నంటే ఉంటాయన్నారు. కార్యక్రమంలో పోలే రవి, పులి కంటి శివ, ప్రధానోపాధ్యాయులు ఈశ్వరయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు బండారు రాజుకు అభినందనలు తెలిపిన

**- ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తానా ఉమర్**



రాయపోల్ మార్చి 18 ప్రజా జ్యోతి

దళిత జర్నలిస్ట్ ఫోరంరాష్ట్ర అధ్యక్షులుగా నియమించబడిన బండారు రాజుకు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండలం తిరుమలపూర్ గ్రామంలో బండారు రాజును శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండారు రాజు దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులుగా ఎంపికైనందుకు గర్వంగా ఉందని జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, ప్రభుత్వం జర్నలిస్టుల కు ఇచ్చిన హామీలను అమలు అయ్యేటట్టు చూడాలన్నారు. ముఖ్యంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు మంజూరు అయ్యే విధంగా చూడాలని, అలాగే దళిత జర్నలిస్టుల మీద జరుగుతున్న దాడులను అరికట్టేందుకు పోరాడాల ని, జర్నలిస్టులకు రక్షణ చట్టం తీసుకువచ్చేందుకు కృషి చేయాల న్నారు. అనంతరం బండారు రాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు ఇచ్చిన దళిత జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ దళిత జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు బాధ్యతగా పనిచేస్తానని అలాగే నాకు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అక్రమ అరెస్టులు చేయడం సరికాదు



చిన్నకోడూరు, మార్చి18 (ప్రజా జ్యోతి):

విద్యార్థులను అక్రమ అరెస్టు నిరాకరిస్తూ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చినటువంటి బిఆర్ఎస్వి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బయలుదేరుతున్న సమయంలో బిఆర్ఎస్వి మండల నాయకులను అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గుజ్జ.రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో నిరసన తెలిపే స్వేచ్ఛ కూడా లేదని అన్నారు. అక్రమ అరెస్టులకు భయపడే లేదు నిరసన తెలిపే హక్కును హరిస్తూ ఆకాంక్షలు విధించడం అమానుషం. పూర్తి రాజ్యాంగ విదురమైన చర్య ఓయూ విద్యార్థులు బిఆర్ఎస్వి ఎప్పుడు అండగా విద్యార్థులకు నిలుస్తుందని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీ జాబు క్యాలెండర్ను విడుదల చేయకుండా 13 నెలలు కాలంలో ఇంతవరకు విద్యాశాఖ మంత్రి నియమించడం లేదని విద్యా వ్యవస్థలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వంపబ్బు పెడుతుందని వాపోయారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి లేని పక్షాన బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి సిద్దిపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చెట్టుపల్లి భానుచందర్ బిఆర్ఎస్వి మండల ఉపాధ్యక్షులు గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి ,సాయి ,అనిల్ పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో ఎస్సి,ఎస్టీలకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలి

**- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**



రాయపోల్ మార్చి 18 ప్రజా జ్యోతి

నేడు ప్రవేశపెట్టే బడ్జెట్ లో ఎస్సి,ఎస్టీ,ఉపకులాల జనాభా ప్రకారం నిధులు కేటాయించి ఖర్చుచేయాలని మంగళవారం గజ్వేల్ లో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ప్రభుత్వానికి గుర్తుచేశారు. ఈ సందర్బంగా ఏగొండ స్వామిమాట్లాడుతూ చెవెళ్ళ డిక్లరేషన్ ప్రకారం టిఆర్ ఎస్ ప్రభుత్వం అమలు చెసిన దళిత బంధు పథకం స్థానంలో అంబేద్కర్ అభయ హస్తం పేరుతో ప్రతి కుటుంబానికి 12 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజెస్తామనె హామి నేటికి కార్యరూపం దాల్చలేదన్నారు . బడ్జెట్‌లో మొక్కుబడిగా నిధులు కేటాయించి చెతులు దులుపుకుంటు న్నారన్నారు. ఎస్సీల రిజర్వేషన్‌లను 18 శాతం పెంచుతామని హామిని, ఎస్సీ కార్పొరేషన్‌ను మాల, మాదిగ , ఉపకులాల కార్పొరేషన్ లుగా విభజి స్తామనె హామిలను నిలబెట్టుకొవాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ కు చైర్మన్‌ను నియమించినప్పటికి కొత్త యాక్షన్ ప్లాన్ విడుదల చెయడం లేదు. గతంలోని పెండింగ్ సబ్సిడీ లను విడుదల చేయడం లేదన్నారు. ఎస్సీ ఎస్టీ ఎస్ డిఎఫ్ చట్టం ప్రకారం 2011 జనాభా లెక్కల ప్రకారం నిధుల కేటాయిస్తున్నప్పటికి ఖర్చు అంతంతా మాత్రమే. 2024-25 బడ్జెట్‌లో ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధి కింద 33,127 వేల కోట్లను కేటాయించగా కేవలం 9,824 కోట్లను మాత్రమే ఖర్చు చేశారు. ఖర్చు 29.7 శాతం మాత్రమే. దాదాపు పది శాఖలు ఒక్క రూపాయి కూడ ఖర్చు చెసిన పాపానికి పొలేదన్నారు. ఆర్థిక సంవత్సరం ముగిసి మళ్ళీ బడ్జెట్ వస్తున్నప్పటికి ఇంకా 23,303 కోట్లను ఖర్చు చేయకుండా నిర్లక్ష్యం చెస్తున్నారు.నేడు ప్రవేశపెట్టే బడ్జెట్‌లో జనాబా ప్రాతిపధికన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ మండల అధ్యక్షులు చంద్రం పాల్గొన్నారు.

# అభివృద్ధికి చిరునామా కాంగ్రెస్

**- మాజీ ఎంపిటిసి మంజుల మహేందర్ రెడ్డి**



జగదేవపూర్: మార్చి 18 (ప్రజాజ్యోతి)

అభివృద్ధికి చిరునామా కాంగ్రెస్ ప్రభుత్వమని తిగుల్ మాజీ ఎంపీటీసీ మంజుల మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గ్రామంలో నూతనంగా మంజూరైన సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే సంక్షేమానికి చిరునామని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. సబ్బండ వర్గాల సంక్షేమానికి సీఎం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. గ్రామంలో రూ. 20 లక్షల నిధులతో పలు కాలనీలో సిసి రోడ్లను నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సహకారంతో సీసీ నిర్మాణ పనులు ప్రారంభించామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు జనార్ధన్ రెడ్డి, దయానంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే అభివృద్ధికి చిరునామా

**- కాంగ్రెస్ సీనియర్ నేత మంద నాగిరెడ్డి**



మర్కూక్ మార్చి 18(ప్రజాజ్యోతి )

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని కాంగ్రెస్ మండలము ఇప్పలగూడెం గ్రామము సీనియర్ నాయకులు మంద నాగిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు వివరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ విడుతల వారిగా సీఎం అమలు చేస్తున్నారని తెలిపారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేశారని అలాగే రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతు సంక్షేమ లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పదో తరగతి పూర్తి చేసిన నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం పథకానికి మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. లక్షల నుండి మూడు లక్షల వరకు రుణాలు అందించడం జరుగుతుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్కే దక్కిందన్నారు. చాలా గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతు ందన్నారు. అభివృద్ధి అంటే కాంగ్రెస్. కాంగ్రెస్ అంటే అభివృద్ధి అని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వ లేకనే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

# పంట పొలాలకు బాట వేయండి తిగుల్ రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి

**- బిటి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మనవి**



జగదేవపూర్: మార్చి 18 (ప్రజాజ్యోతి)

వానాకాలంలో పంట పొలాలకు పోవాలంటే నానా ఇబ్బందులు పడుతున్నాం..గుంతలో నీళ్లు రోడ్డంతా బురదమయం..ఎడ్లబండ్లకు, ట్రాక్టర్లకు, కూలీల ఆటోలకు కష్టం.. పంట వేసిన నుండి పంట ఇంటికి వచ్చే వరకు నా బాధలు వర్ణణీతం అంటూ జగదేవపూర్ మండలం తిగుల్ రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. మంగళవారం సుమారు వంద మంది రైతులు పంట పొలాల బాటను చూపుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిగుల్ నుండి గజ్వేల్ మండలం హవాయిగూడ మీదుగా దాతర్ పల్లి వరకు సుమారు 200 మంది వ్యవసాయం చేస్తున్నామని తెలిపారు. వెయ్యి ఎకరాలకు పైగా సాగు భూమి ఉందని అక్కడ పంట పొలాలకు వెళ్లేందుకు నక్షబాట ఉందన్నారు. కాగా బండ్లబాట సరిగా లేకపోవడం వల్ల ప్రతి వర్షాకాలంలో పంట సాగుకు ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎడ్ల బండి పోవాలన్న ఆటోల ఎరువులు తీసుకెళ్లాలన్నా నానా ఇబ్బందులు పడాల్సి వస్తుందని వాపోయారు. రోడ్డు అంతా గుంతలు పడి నడవలేని స్థితిలో ఉందని అటువైపు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తమ గోడును వెళ్లబుచ్చారు. పంట చేతికొచ్చే సమయంలో కూలీలు ఆ వైపు రావాలంటే రావడంలేదని దీంతో చుట్టూ పది కిలోమీటర్లు తిరిగి రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పలుసార్లు బండ్ల బాట, పంటపొలాల బాటను బాగు చేయాలని అప్పటి అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించుకున్నామని అయినా ఫలితం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం ఉపాధి హామీ పథకం కింద బాటను బాగు చేయాలని కోరారు. ప్రస్తుతం ప్రభుత్వం స్పందించి పంట పొలాల బాటలను బాగు చేయాలని విజ్ఞప్తి చేశారు. మట్టి రోడ్డును బిటి రోడ్డుగా చేయాలని కోరుతూ మెదక్ ఎంపీ రఘునందన్ రావును కలిసి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. అలాగే అన్ని శాఖల అధికారులకు వినతి పత్రాలు అందిస్తామని వివరించారు. కార్యక్రమంలో రైతులు పర్వతాలు, మల్లేశం, నాగేందర్, బీరయ్య, మల్లవ్వ, కరుణాకర్, నర్సింలు, ఐలయ్య, అశోక్, కనకయ్య, మల్లయ్య, లింగం, కిసాన్, ఆంజనేయులు, జహంగీర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అగ్నిగుండాలు బోనాలు భారీగా తరలివచ్చిన భక్తజనం

**- ఆకట్టుకున్న అగ్నిగుండాలు బోనాలు**



కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 18

మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలసిన శ్రీ నల్ల పోచమ్మ తల్లి జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి, మంగళవారం జాతర ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు ఆలయం వద్ద అగ్నిగుండాలు, తొక్కురు వివిధ గ్రామాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు అగ్ని గుండాలు తొక్కరు అనంతరం మహిళలు బోనాలు అమ్మవారికి సమర్పించారు. ఉదయం ఆలయ పూజారులు శివప్ప, రాజేష్, విగ్నేష్ అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, అభిషేకాలు చేసి అమ్మవారిని అందంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. సాంప్రదాయ దుస్తుల ధరించిన మహిళలు అందంగా ముస్తాబు చేసిన బోనాలను నెత్తిన పెట్టుకొని డప్పు వాయిద్యాలతో శివసత్తుల పూలకాలతో, ఊరేగింపుగా వచ్చి ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. భక్తుల సౌకర్యార్థం ఈవో రంగారావు సీనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, గ్రామ పెద్దలు ఏర్పాట్లను పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలోమాజీ ఆలయ కమిటీ చైర్మన్లు, మాజీ డైరెక్టర్లు ,గ్రామ పెద్దలు, యువకులు భారీగా తరలివచ్చిన భక్తజనం తదితరులు పాల్గొన్నారు

# 2 డిఏలు వెంటనే విడుదల చేయాలి టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్







- గ్రామాభివృద్ధికి వెచ్చించిన బిల్లులు వెంటనే చెల్లించాలి
- పంచాయతీ కార్యదర్శుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సందిల బలరాం

మెదక్ (ప్రజాజ్యోతి):

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు బకాయి పడ్డ నాలుగు విడతల డీఏలలో రెండు డీఏలు తక్షణమే విడుదల చేయాలని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక టీఎన్జీవో భవన్లో పంచాయతీ కార్యదర్శుల ఫోరం బాధ్యులు సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యోగులు గత మూడు సంవత్సరాలుగా పెరిగిన నిత్య వసర ధరల కనుగుణంగా రావలసిన డిఏల పెరుగుదల కోసం ఎదురుచూస్తూ నిరాశ నిస్పృహాలతో మనోవేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, సంక్షేమ పథకాల పేరుతో ఉద్యోగులు వేతనాలు పొందడం లేదని ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రజా సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన పేద ప్రజలకు అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వ కీర్తి ప్రతిష్టలు పెంచే విధంగా ఉద్యోగులు తాపత్రయ పడుతున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు, నూతనంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర పునర్నిర్మాణానికి ఉద్యోగులు రెండు గంటలు అదనంగా ప్రభుత్వ సమయానికి నిమిత్తం లేకుండా పనిచేసిన సంద ర్భాన్ని గుర్తు చేశారు. విధి నిర్వహణలో అంకితభావంతో అదనంగా ఇప్పటికైనా పనిచేయడానికి ఉద్యోగులు సిద్ధంగా ఉన్నారని తెలియ జేశారు. లక్షల మంది విద్యార్థులతో ప్రభుత్వం నిర్వహించే పోటీ పరీక్షలలో మెరిట్ సాధించి ఉద్యోగం సంపాదించి ప్రజలకు సేవ చేస్తూనే వేతనం తీసుకుంటు న్న సగటు ఉద్యోగిని విస్మరిం చడం తగదన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిద మే ఉద్యోగుల పక్షపాతిగా పేర్కొంటున్న నూతన ప్రభుత్వం పునరావృతం చేయకుండా ఉద్యోగుల పట్ల చిత్తశుద్ధి చూపి వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చా లని తెలియజేశారు. అంతకుముందు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సందిల బలరాం మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం కార్యదర్శులు తమ వేతనంలో నుంచి డబ్బులు వెచ్చించి ప్రభుత్వం వద్ద బిల్లులు సమర్పించి సంవత్సరాలుగా వేచి చూడడం ఇబ్బందిగా మారిందని అన్నారు, పెండింగ్లో ఉన్న కార్యదర్శులు గ్రామాభివృద్ధి కోసం వెచ్చించిన బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్తో కలిసి పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్దీ కరణ కాపాడిన ఉద్యోగులకు సభ్యత్వ నమోదును అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో తూప్రాన్ యూనిట్ అధ్యక్షులు శంకర్ గౌడ్, ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్, రాకేష్, లింగప్ప, రవి, రజిత, రమేష్, నవీన్, శ్రీకాంత్, వెంకటరామి రెడ్డి, తదితర పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాలలో తప్పిపోయిన విద్యార్థి శంకర్ ఆచూకీ లభ్యం

- క్షేమంగా పాఠశాలకు చేరుకున్న విద్యార్థి శంకర్
- అనంతరం వారి తల్లిదండ్రులకు అప్పగించిన పాఠశాల సిబ్బంది
- విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పించాలి గిరిజన
- విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్



పరిగి, మార్చి 18 (ప్రజాజ్యోతి):

వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కుల్కచర్ల మండలంలోని గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాల కళాశాల వసతి గృహంలో మార్చి 14 న రాత్రి 11 గంటల సమయంలో తప్పిపోయిన మూడవత్ శంకర్ అనే 9 వ తరగతి విద్యార్థి మంగళవారం 18 మార్చి న సుమారు నాలుగు గంటల సమయంలో హాస్టల్ క్వార్టర్స్‌లో నుండి రావడం జరిగింది. శంకర్ విద్యార్థి ఎవరి ఒత్తిడి లేకుండా ఇబ్బంది లేకుండా వెళ్లానని నేను నా స్వతహా గానే వెళ్ళాను అని శంకర్ చెప్పడం జరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ విషయమై గురుకుల ఆర్ సి ఓ సుధాకర్, మరియు ప్రిన్సిపల్ లక్ష్మీకాంత్ రెడ్డి, గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్, కుల్కచర్ల మండలం ప్రధాన కార్యదర్శి గణేష్ నాయక్, కుల్కచర్ల మండలం డిప్యూటీ తాసిల్దార్ చంద్రశేఖర్, ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థి శంకర్ కి వారి యొక్క తల్లిదండ్రులకు అప్పజెప్పడం జరిగిందని గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికార సిబ్బంది చూడాలని ప్రజా ప్రతినిధులు సైతం పాఠశాలలను సందర్శించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విద్యార్థి ఆచూకీ దొరకడం సంతోషకరమని ఆర్సిఓ సుధాకర్ అన్నారు.

# ఆటో డ్రైవర్‌కు జైలు విధించిన కోర్టు

పరిగి, మార్చి 18 (ప్రజాజ్యోతి):

నిర్లక్ష్యంగా వాహనం నడపడంతో చెట్టు కు ఢీకొని వ్యక్తి మరణానికి కారణనైన ఆటో డ్రైవర్ కు పరిగి కోర్టు లో ఏడాదిన్నర జైలు శిక్ష తోపాటు జరిమానా విధించడమైనది. మెజిస్ట్రేట్ నాగుల శిల్ప జె ఎఫ్సియం కోర్టు పరిగిలో సిఆర్. నెం.45/2014 యు/ఎస్ 304-ఏ, 337, 338 ఐపిసి తోపాటు 181 యంవి యాక్ట్ లో నమోదైన కేసును విచారిస్తూ నిర్లక్ష్యంగా ఆటో వాహనం నడిపి ఒకరి మృతికి పలువురికి గాయాలు కావడానికి కారణం మైన ఆటో డ్రైవర్ నెనావత్ గోపాల్ ( 40) కు ఏడాదిన్నార జైలు శిక్ష తో పాటు ఆరు వేల ఐదువందల రూపాయల జరిమానా విధించారు. మహబూబ్ నగర్ కోస్గి మండలం గుండు మాల్ కు చెందిన తోటి లక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 22 ఫిబ్రవరి 2014 న కోడంగల్ నుండి ఆటో పది మంది కంటే ఎక్కువ ప్రయాణికులను ఎక్కించుకొని పరిగి వెళుతుండగా రూపస్పేట్ గేట్ దాటిన తర్వాత ఆటో డ్రైవర్ నెనావత్ గోపాల్ అజాగ్రత్తగా అతివేగముగా నడపడం తో అదుపు తప్పి రోడ్డు ప్రక్కన వున్న చెట్టు ను ఆటో ఢీకొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న ఇస్లావత్ రమణమ్మ అక్కడికక్కడే మరణించింది. మిగితా వారికి తీవ్ర గాయాలు కాగా వారిని 108 అంబులెన్స్ లో పరిగి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. వారిలో కొందరిని మెరుగైన చికిత్స కొరకు హైదరాబాద్ పంపించారు. గాయపడిన వారిలో ఇస్లావత్ లక్ష్మీ, అప్సరబేగం, అబ్దుల్ గఫార్, రమేష్, అంజి, శ్రీనివాస్, ఫజల్, చోట్ల కిష్టమ్మ, మరికొంత మంది వున్నారు. ఈ కేసును అప్పటి ఐ.ఒ. ఎస్ఐపిడి లింగయ్య కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించిన ఐ.ఒ గా సంతోష్ కుమార్ వ్యవహరించారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నారాయణఖేడ్ :

మండలం ప్రాథమిక పాఠశాల అనంతసాగర్ లో మంగళవారం ఐదవ తరగతి విద్యార్థులకు నాలుగవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం మరియు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారిగా మాహిన్, మండల విద్యాధికారిగా గోరీ బి, జిల్లా కలెక్టర్గా నిహారిక, ప్రధానోపాధ్యాయురాలుగా అక్షిత, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలుగా పావని, ఉపాధ్యాయులుగా హర్షిని, మల్లేశ్వరి, స్వాతి, లోకేష్‌లు వ్యవహరి ంచారు. వివిధ పాత్రలలో మంచి ప్రతిభ కనబరిచిన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, విద్యార్థులకు బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎక్కం పాండ రంగా రెడ్డి, కాశీనాథ్ యాదవ్, దుర్గం పండరి, గంగా మోహన్, విద్యార్థుల తల్లిదండ్రులు,మరియువిద్యార్థులు పాల్గొన్నారు.

# క్షేత్ర పర్యటనలు విద్యార్థులలో ఒత్తిడిని తొలగిస్తాయి...

-విద్యార్థులకు భావవ్యక్తీకరణ నైపుణ్యాలు మెరుగుపడతాయి




వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మార్చి 18

మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా మహమ్మద్ నగర్ తాండలో గల పట్టు పురుగుల కేంద్రానికి సందర్శించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులకు సాంబయ్య తెలిపారు .క్షేత్ర పర్యటనలు విద్యార్థులలో ఒత్తిడిని తొలగించడంలో సహాయపడతాయని, విద్యా సమూపార్జనకు తోడ్ప దతాయన్నారు. పర్యటనలో ఉపాధ్యాయులు సూచించే విషయ సేకరణ, కొత్త విషయాలు కనుక్కోవడం, పరిశీలించటం, వాటి అధ్యయనాలు, అనుభవాల గురించి వివరించడం వల్ల అపారమైన ప్రయోజనాలు కలుగుతాయని, వెళ్లిన ప్రాంతాల్లో వ్యక్తులతో బృంద చర్యలతో విషయ పరిజ్ఞాన్ని పెంచుకోవడంతో పాటు, భావవ్యక్తీకరణ నైపుణ్యాలు మెరుగుపడతాయని, అందుకే క్షేత్ర పర్యటన నిర్వహిస్తామన్నారు. ఇది విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో చర్చించిన భావాలను ప్రత్యక్షంగా అనుభవించడానికి మరియు పరస్పర చర్య ద్వారా కొత్త జ్ఞానాన్ని పొందేందుకు అవకాశం ఉంటుందని, దీని ద్వారా అనేక ప్రయోజనాలు పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకట స్వామి, శ్రీనివాస్ రావు, నరసింహారెడ్డి, అర్చన, చార్లెస్, నవనీత, శైలజ, జయసుధ, వాణిశ్రీ, విజయ్ మోహన్ రావులు పాల్గొన్నారు.

# మూడవ జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీలో పాల్గొన్న సిద్దు మాస్టర్ టీమ్



జహీరాబాద్, మార్చ్ 18( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝురాసంగం మండల కేంద్రం లోని సిద్దు మాస్టర్ తరపున మేడ్చల్ సుమంగళి గార్డెన్లో జరిగిన యూనివర్సల్ 369 చోటుఖాన్ కరాటే వారి ఆధ్వర్యంలో (జి ఆర్) మెమోరియల్ మూడవ జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో ఆరు రాష్ట్రాల నుండి సుమారు 1650 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ ఒక్క పోటీల్లో సిద్దు కరాటే అకాడమీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొని బంగారు పతకాలు సాధించడం జరిగింది. ఈ పోటీల్లో పథకాలు సాధించినటువంటి విద్యార్థిని విద్యార్థులు అందరిని కూడా ఘనంగా సన్మానించి రాబోయే రోజుల్లో అంతర్జాతీయ స్థాయిలో ఆడి మన రాష్ట్రానికి మన జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని పిల్లల పర్ఫామెన్స్ మెచ్చి సీనియర్ కరాటే మాస్టర్ సిద్దు కి బెస్ట్ మాస్టర్ మాస్టర్ అవార్డు టోర్న మెంట్ చీఫ్ ఆర్గనైజర్ యూనివర్సల్ 369 కరాటే ఫౌండర్ జి సాయికుమార్ గారి చేతుల మీదుగా సిద్దు మాస్టర్ కి బెస్ట్ మాస్టర్ అవార్డు ఇవ్వడం జరిగింది.

# భక్తిశ్రద్ధలతో ఎల్లమ్మకు బోనాలు

- అలరించిన నాటక ప్రదర్శన
- భారీగా హాజరైన నాటక ప్రియులు



జహీరాబాద్, మార్చ్ 18( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝురాసంగం మండలంలోని కుప్పానగర్ కొలువుదీరిన గ్రామ దేవత శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి 31వ వార్షికోత్సవ సందర్భంగా ఉదయం అమ్మ వారికి అభిషేకము, ఒడిబియ్యము, కుంకుమార్చన మహా మంగళహారతి కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం గ్రామ మహిళలు భక్తులు, పోతురాజుల విన్యాసాలు శివసత్తుల పూనకాల మధ్య అమ్మవారికి బోనాలనేవేద్యం సమర్పించారు. రాత్రికి శ్రీ రేణుక ఎల్లమ్మ జీవిత చరిత్ర నాటకాని ప్రదర్శించారు. మండలంలో ఎక్కడలేని విధంగా నాటక ప్రదర్శన జరగడంతో వివిధ గ్రామాల ప్రజలు భారీ ఎత్తున హాజరయ్యారు. బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి మహా మండలేశ్వర్ 1008 డాక్టర్ మహత్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ పూజ నిర్వహించి నాటక ప్రదర్శనను ప్రారంభించారు. తెలంగాణ యాస, సంస్కృతి సాంప్రదాయాలు కొనసా గించడం అభినందనీయ మన్నారు.

# శివసేన రెడ్డితో మర్యాద పూర్వకంగా కలిసిన నాగవర్ధన్

పరిగి, మార్చి 18 (ప్రజాజ్యోతి):

తెలంగాణ రాష్ట్ర క్రీడ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ యువ నాయకుడు శివసేన రెడ్డి ని యూత్ కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్ తోపాటు యువజన నాయకుడు నాగరాజ్ మంగళవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసారు. రాష్ట్రంలో గాని ముఖ్యం గా వికారాబాద్ జిల్లాలో క్రీడలకు సంబంధించిన విధాలుగా యువతకు ప్రాధాన్యం ఇచ్చి యువతరాన్ని అభివృద్ధి వైపు నడిచే విధంగా సహాయ సహకారాలు కృషి చేయాలని రేపటి భావితరానికి మన యువతరం ముఖ్యం అని చిన్న సలహా సూచనలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. ప్రీతం ని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ రాష్ట్రంలో అతి ముఖ్యంగా వికారాబాద్ జిల్లాలో షెడ్యూల్ కులాల వారు సంబంధించిన నిరుద్యోగులు వెనకబడిన యువత చాలా ఉన్నారు గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వం నుండి ఏ ఒక్క అభివృద్ధి పథకం కార్పొరేషన్ ద్వారా లబ్ధి పొందలేదు మన ప్రభుత్వం ఏర్పడినందువల్ల తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎంతో ఆశతో అన్నారని తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మన నిజమైన లబ్ధి దారులను ముఖ్యంగా నిరు ద్యోగులను గుర్తించి వారికి మనం సపోర్ట్ చేసి ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకు పోయి పెద్ద ఎత్తున నిధులు విడుద ల చేయాలని కోరడం జరిగింది. గడిచిన ఏడాదిలోపే ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఈరోజు సుమారు 5 లక్షల వరకు షెడ్యూల్ కులాల వారు దరఖాస్తు చేసుకొని ఆర్థికంగా బలోపేతం అయ్యేం దుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసినందుకు కార్పొరేషన్ చైర్మన్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసి శాలువా తో సత్కరించారు. చైర్మన్ ద్వారా ముఖ్యమంత్రికి ప్రభుత్వానికి ధన్య వాదాలు తెలియ జేయాలని కోరారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు





దోమ మార్చి 18 (ప్రజా జ్యోతి) :

మండల పరిధిలోని మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అయినా వరుడు ఒటికె రాఘవేందర్ రెడ్డి వధువు భాగ్యశ్రీల వివాహం సోమవారం జరగగా మంగళవారం నాడు మోత్కూర్ గ్రామంలో జరిగినా రిసెప్షన్ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, వికారాబాద్ జిల్లా బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె.రామకృష్ణ ధనేశ్వర్ మరియు ఆయన సతీమణి మమత (టీచర్),కెఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వది ంచారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కెఆనంద్, కాంగ్రెస్ నాయకులు గోపాల్, షబ్బీర్, చంద్ర కాంత్, రాఘవేందర్, భ్యాగరి శ్రీనివాస్ మరియు ఇంద్రసేన్ అడ్వకేట్, కటికె శ్రీనివాస్, కానిస్టేబుల్స్ చంద్రకాంత్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కవిత పోరాట ఫలితమే 42శాతం బీసీ రిజర్వేషన్

- పూలే ట్రస్ట్ కన్వీనర్ కుమ్మరి శ్రీనివాస్

వికారాబాద్ ప్రతినిధి, మార్చ్ 18(ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో 42శాతము బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదించడాన్ని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోరాట ఫలితమేనని యునైటెడ్ పూలే ట్రస్ట్ (యుటిఎఫ్) కన్వీనర్ కుమ్మరి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురా లు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అనేక రౌండ్ టేబుల్ సమా వేశాలు ఏర్పాటుచేసి అహర్నిశ కృషి ఫలితం అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో అనేక రౌండ్ టేబుల్ సమావేశాలు, సభలు, సదస్సులు, చర్చలు, ధర్నాలు నిర్వహించడం ద్వారా బీసీ హక్కుల సాధనకు కవితక్క నిరంతరం శ్రమించారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదిం చడం బీసీ వర్గాల సమగ్ర అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుంది. విద్య,



ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం లభిం చేందుకు ఇది ఒక గొప్ప ముందడుగు అని అన్నారు. ఈ చారిత్రక నిర్ణయానికి కృషి చేసిన కవితక్కకి వికారాబాద్ జిల్లా బీసీ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.

# గౌరవెల్లి రిజర్వాయర్ భూ నిర్వాసితులతో గ్రామసభ అధికారుల అధ్యక్షతన సమావేశం

కోహెడ, మార్చి 18(ప్రజా జ్యోతి):

కోహెడ మండలంలోని సముద్రాల గ్రామంలో గౌరవెల్లి రిజర్వాయర్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ భూ నిర్వాసితులతో గ్రామసభ నిర్వహించారు. హుస్నాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారి వి. రామమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో భూసేకరణకు సంబంధించిన అంశాలపై చర్చ జరిగింది. గ్రామసభలో కోహెడ తహసిల్దార్ కే. సురేఖ, ఆర్డీవో ఆఫీస్ నయాబ్ తహసిల్దార్ (భూసేకరణ) అరవింద్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ఎన్. సతీష్ కుమార్, మండల గిర్దవార్ జి. సురేందర్, మండల సర్వేయర్ శ్రీ జైపాల్, జూనియర్ సహాయకులు కోమలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ నిర్వాసితుల సమస్యలు, పరిహార చెల్లింపులు, భూమి హక్కుల అంశాలపై సమగ్రంగా చర్చించగా, భూములు కోల్పోయిన రైతులు తమ అభిప్రాయాలను అధికారుల ఎదుట వ్యక్తం చేశారు. పరిహారం, ప్రత్యామ్నాయ భూముల కేటాయింపు, సాగు విధానాల్లో మార్పులు వంటి అంశాలపై అధికారులు వివరాలు అందజేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి స్పష్టతనిచ్చిన అధికారులు, పరిహార చెల్లింపులను త్వరితగతిన అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం స్పష్టమైన హామీ అవసరమని అభిప్రాయపడగా, సంబంధిత అధికారుల సూచనల మేరకు సమస్యల్ని త్వరగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హుస్నాబాద్ ఆర్డీవో వి. రామమూర్తి తెలిపారు.

# ఆదర్శ పాఠశాలలో ఘనంగా తెలుగు భాష సంబరాలు

**- టీచర్ నరేందర్ సేవలు అభినందనీయం**

**- డిప్యూటీ డైరెక్టర్ దుర్గా ప్రసాద్**



రాయపోల్ మార్చి 18 ప్రజా జ్యోతి

దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్, తెలుగు ఉపాధ్యాయులు నరేందర్ అధ్వర్యంలో మంగళ వారం తెలుగు భాష సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా మోడల్ స్కూల్స్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు. పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్, కిచెన్ షెడ్, స్పోర్ట్స్ గ్రౌండ్ మొదలగు వాటిని పరిశీలించారు ఈ సందర్భంగా పాఠశాలలోని 6,7,8 తరగతులకు పద్యపఠన పోటీలు, బుర్రకథ పోటీలు, ధారాళంగా చదివే పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకుతెలుగు ఉపాధ్యాయులు నరేందర్ సుమారు 7 వేల రూపాయల విలువైన మెమెంటోలు,పరీక్ష ప్యాడ్స్, వాటర్ బాటిల్స్, 300 మంది పిల్లలకు కన్సోలేషన్ బహుమతులను డిప్యూటీ డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందచేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాలను, సృజనాత్మకతను ప్రదర్శించి, తెలుగు భాష పట్ల ఉన్న ఆసక్తిని అభినందించారు. పద్యపఠన విభాగంలో 50 పద్యాలు, బుర్రకథ ప్రదర్శన, ధారాళంగా చదివే పోటీల్లో ఒక నిమిషానికి 50 నుండి 150 పదాల వరకు చదివారని అభినందించారు,విద్యార్థుల్లో ఉన్న సృజ నాత్మకతను వెలికి తీయడానికి ఈ పోటీలు నిర్వహించి విజేతలకు, విద్యార్థులందరికీ బహుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు నరేందర్‌ను అభినందిస్తూ , పిల్లల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నందుకు ప్రశంసించారు. తెలుగు భాష అభివృద్ధి కోసం మనం దరం కృషి చేయాలని,తెలుగు భాష అమ్మ భాష అని, మాతృ భాషలో ఉన్న గొప్పతనం అందరూ తెల్సుకోవాలి అని అన్నారు, తెలుగు ఉపాధ్యా యులు నరేందర్ మాట్లాడుతూ. ముందుగా మాకు పూర్తిగా ప్రోత్సాహం అందిస్తూ, మా వెన్నంటి ఉండి, నిరంతరం విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ కు ధన్యవాదములు తెలిపారు పిల్లలందరూ చాలా ఉత్సాహంగా అన్నీ పోటీలలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని అన్నారు, విద్యార్థులు అందరూ ఒకరితో ఒకరు పోటిపడి నేర్చుకున్నారని, ఈ పోటీల వల్ల చాలా మంది పిల్లల్లో చదవాలనే ప్రేరణ, కొత్త విషయాలను అభ్యసించాలనే ఉత్సాహం, పద్యాలు అభ్యసించాలనే కోరిక కలిగింది. అని తెలిపారు. పిల్లలలో ఈ విధమైన పోటీతత్వం పెరగడం అనేది.తెలుగు భాష ఉపాధ్యాయుడుగా నాకు ఎంతో సంతోషదాయకం అని అన్నారు, ఈ కార్యక్రమంలో ఇంఛార్జి శివ ప్రకాష్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సరస్వతీ శిశు మందిర్‌లో కోటి తలంబ్రాల దీక్ష

**- రామకోటి రామరాజు చేపట్టిన కోటి తలంబ్రాల దీక్ష అమోఘం**

**- సరస్వతీ శిశు మందిర్ స్కూల్ ప్రిన్సిపాల్ హరిణి**



రాయపోల్ మార్చి 18 ప్రజాజ్యోతి

భద్రాచల దేవస్థాన కోటి తలంబ్రాల దీక్ష మంగళవారం నాడు సరస్వతీ శిశు మందిర్‌లో శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వారు నిర్వహించారు. భక్తులు రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఒలిచి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు అక్కడే అందజేసి రామ భక్తిని చాటు కున్నారు. ఈ సందర్భంగా సరస్వతీ శిశు మందిర్ ప్రిన్సిపాల్ హరి నాపవన్ గారు మాట్లాడుతూ మమ్ముల్ని కూడా బాగా స్వాములను చేయడం మాచే గోటి తలంబ్రాల కార్యక్రమంలో పాల్గొనేలా చేసి కల్యాణ రామునికి మన ప్రాంతం నుండి భద్రాచల దేవస్థాన కళ్యాణానికి తలంబ్రాలు వెళ్లడం అనేది ఎంతో భక్తితో కూడుకున్న విషయం అన్నారు. ఏమి ఆశించకుండా రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక కృషి అమోఘం కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు గుండు గాయత్రి, రజిత, భవాని, అక్షర, ప్రణయ, లావణ్య, అంజలి పాల్గొన్నారు.

# బీసీ బిల్లు ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం చరిత్రాత్మకం

**- ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి**

**- మంత్రులకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపిన చీఫ్ విప్**



చేవెళ్ల మార్చి 18(ప్రజా జ్యోతి):

బిసి బిల్లు ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం చరిత్రత్మకమని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో దేశంలోని తొలిసారిగా బీసీ బిల్లు ఎస్సీ వర్గీకరణ బిల్లు తెలంగాణాలోని బడుగు బలహీన వర్గాల సమాజానికి హితోదికంగా తోడ్పడుతుందని మహేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు. శాసనమండలిలో చరిత్రత్మకమైన బీసీ బిల్లు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం నేపథ్యంలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ దామోదర్ రాజనర్సింహకు మిఠాయిలు తినిపించి పట్నం మహేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఎస్సీలకు ఇచ్చిన హామీల ను నిలబెట్టుకుందని గుర్తు చేశారు. పార్టీలకతీతంగా మహేందర్ రెడ్డి నిత్యత్వంలో మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీలు బలుమూరు వెంకట్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భీమ్ వారియర్స్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ..



వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మార్చి 18.

వెల్దుర్తి జిల్లా పరిషత్ హై స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మరియు కస్తూర్బా గాంధీ హాస్టల్లోని విద్యార్థులకు భీమ్ వారియర్స్ తరపున ఎగ్జామ్స్ ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం భీమ్ వారియర్స్ యువకులు మాట్లాడుతూ జరగబోయే పరీక్షలో వెల్దుర్తి గ్రామాన్ని మండలంలో మొట్ట మొదటి స్థానంలో ఉంచాలని, ఉన్నత చదువులు అధిగమించి గొప్ప స్థాయిలో ఉండాలని, విద్యార్థులు పట్టుదల క్రమశిక్షణ అలవర్చుకొని శ్రద్ధగా చదువుకొని పదవ తరగతిలో మంచి ఉన్నత స్థాయిలో ఉత్తీర్ణత సాధించి తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యా యులకు మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భీమ్ వారియర్స్ యువకులు, విద్యార్థులు ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

# సీఎం సహాయక అందజేత



బొంరాస్ పేట్ మార్చి 18 ప్రజాజ్యోతి:

బొంరాస్ పేట్ మండల పరిధిలోని బాపల్లి తాండకు చెందిన మోతి బాయి భర్త సేవ్యా నాయక్ కు మంగళవారం రోజు మాజీ సర్పంచ్ మొత్యా నాయక్ చేదుల మీదుగా సీఎం సహాయక నిధి 50,000 రూపాయల చెక్కును ఇవ్వడం జరిగింది. మోత్యా నాయక్ మాట్లాడు తూ ఏలాంటి ఆపద వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి గారు పేదవారి కోసం ఎల్లవేళలా తోడుంటా రని గుర్తు చేశారు. ఈ కార్య క్రమములో కాంగ్రెస్ పార్టీ నాయకులు టి .మహేంద్ సింగ్, హన్య నాయక్, దాస్య నాయక్, బిమ్లా నాయక్,శివరామ్ నాయక్, గాంగ్య నాయక్, బాల్య నాయక్, శంకర్ నాయక్,చత్రు రాథోడ్, రుక్య నాయక్, జగన్నాథ్ నాయక్, తధితరులు పాల్గొన్నారు.

# డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరించిన డీఈఓ సుషిందర్ రావు

యాచారం, మార్చి 18 (ప్రజాజ్యోతి):



తెలంగాణ పిడి, పీఈటీల అసోసియేషన్ డైరీ, క్యాలెండర్ల ను జిల్లా విద్యాధికారి సుషిందర్ రావు చేతుల మీదుగా మంగళవారం పిడి, పీఈటీల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సాబేర్ ఇతరులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం డిఇఓ మాట్లాడారు. వ్యాయామ విద్యతోపాటు క్రీడలతో కూడిన సమాచారం వ్యాయామ ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులకు డైరీలు క్యాలెండర్లు ఉపయుక్తంగా ఉన్నాయని అన్నారు. సమాచారంతో కూడిన డైరీలను, క్యాలెండర్లను పొందుపరిచారని ప్రతి వ్యాయామ ఉపాధ్యాయునికి వాటిని చేరవేసే ప్రయత్నం చేయాలన్నారు. డైరీని రూపొందించిన వ్యాయామ ఉపాధ్యాయ సంఘాన్ని అభినందించారు. అన్ని పాఠశాలల్లో క్రీడల నిర్వహణ కోసం మెరుగైన చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు క్రీడల్లో మరింతగా రాణించేలా దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ దేవదాస్ తదితరులు ఉన్నారు.

## రాయపోల్ తిమ్మక్కపల్లి వ్యవసాయ పొలాల్లో చిరుత పులి సంచారం

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**- రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి**

రాయపోల్ మార్చి 18 ప్రజా జ్యోతి



రాయపోల్ - తిమ్మక్ పల్లి గ్రామాల మధ్య ఉన్న గల్వాని చెరువు ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తున్నట్లు గ్రామస్తులు భయాం దోళనకు గురవు తున్నారు. విషయం తెలుసుకున్న రాయ పోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించి రెండు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ - తిమ్మక్ పల్లి గ్రామాల మధ్య ఉన్న గల్వాని చెరువు ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తున్నట్లు చెరువు పక్కన వ్యవసాయ పొలాలు ఉన్న రైతులు తెలిపారు. చిరుత పులి ఎప్పుడు ఒకే చోట నివాసం ఉండదని తరచూ తిరుగు తుంటుందని తెలిపారు. గల్వాని చెరువు దగ్గరగా వ్యవసాయ పొలాలు ఉన్న రైతులు గొర్రెలు మేకలు, పశువులను పోలాల వద్ద ఉంచకుండా ఇండ్లలోకి తీసుకొచ్చుకోవాలన్నారు. రాయపోల్ - తిమ్మక్ పల్లి గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చిరుత పులి కనిపిస్తే వెంటనే అటవీశాఖ, పోలీస్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. రైతులెవరూ పొలాల చుట్టూ విద్యుత్ కంచెను ఏర్పాటు చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రఘుపతి సూచించారు.

## ఘనంగా అందే మోహన్ జన్మదిన వేడుకలు..!



నందిగామ, మార్చ్ 18(ప్రజాజ్యోతి):

యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మోహన్ జన్మదినం పురస్కరించుకుని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీర మోని దేవేందర్ ముదిరాజ్, మంకాల శ్రీశైలం ముదిరాజ్, బుగ్గ శ్రవణ్ ముదిరాజ్ మోహన్‌ను శాలువ పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం

**- సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే యాదయ్య**



చేవెళ్ల మార్చి 18(ప్రజా జ్యోతి):

మాదిగల చిరకాల కోరిక ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదం తెలిపిన సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ధన్య వాదాలు తెలియజేశారు.

## ఇంటర్నేషనల్ వాసవి మహిళా సమాఖ్య దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహణ

ఎల్బీనగర్ ప్రజాజ్యోతి ప్రతినిధి



ఇంటర్నేషనల్ వాసవి మహిళా సమైక్య నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఉప్పల రాజ్యలక్ష్మి శ్రీధర్ గుప్తా ఆధ్వర్యంలో జరిగినటువంటి ఇంటర్నేషనల్ వాసవి మహిళా సమైక్య ఘనంగా నిర్వహించినారు ముఖ్య అతిథులుగా టీజీ వెంకటేష్ నిజామాబాద్ ఎమ్మెల్యే సూర్యనారాయణ పేరాల శేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై మహిళల శతాబ్ది ఉత్సవాలలో మాట్లాడుతూ మహిళలు రాజకీయ రంగంలో ఎంతో ఎదగాలని వారు ఎంతో కష్టపడుతూ అటు ఇంటిలోనూ ఇటు ఉద్యోగంలోనూ అటు వ్యాపార రంగం లోను ఎన్నో రకాలుగా పనిచేస్తూ ఉంటారు స్త్రీలు ఎక్కడైతే గౌరవించబడతారో ఆ దేశం ఎంతో గొప్పదని అన్నారు మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగల శక్తి మహిళలకు ఉంటుందని మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని చట్టసభలలో వాళ్ళకి రావాల్సిన వాటా వారికి రావాలని అన్నారు మన దేశ సంస్కృతి కి సాంప్రదాయాల కు మహిళలని అన్నారు మహిళకు ఉన్న శక్తి చాలా గొప్పది ఇంకా ఎంతో సాధించాల్సింది ఉంది మహిళ సాధికారతను సాధించినట్లయితే పూర్తిగా అభివృద్ధి చెందినట్లు అని కొనియాడారు ఉప్పల రాజ్యలక్ష్మి మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో పిల్లల రక్షణ పిల్లల ఉన్నతమైన చదువులు చదివి ఉన్నత స్థాయికి మహిళలు ఎదగాలని మహిళల హక్కులు శాసించే స్థాయికి రావాలని ఈ సందర్భంగా అన్నారు మహిళలకు కుట్టు మిషన్లు సైకిళ్లు స్కూటీలు పేద విద్యార్థులకు చదువుల కోసం ఇంటర్నేషనల్ వాసవి మహిళ సమక్య వారు పేద విద్యార్థులకు డబ్బు సహకారం అందించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు అనంతరం మహిళలు సంస్కృత కార్యక్రమాలు దాండియా ఆటలు ఆడి ప్రేక్షకులను ఎంతగానో ఆకర్షించాయి అని అన్నారు


## జోగులాంబ ఆలయ అభివృద్ధిపై సమీక్షా చిన్నారెడ్డి,అజయ్ కల్లం భేటీ

గద్వాల మార్చి 18 (ప్రజాజ్యోతి ప్రతినిధి):



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రఖ్యాత జోగులాంబ ఆలయ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ అజయ్ కల్లం సమీక్ష నిర్వహించారు. మంగళవారం ప్రజా భవన్‌లో జరిగిన ఈ భేటీలో జోగులాంబ ఆలయ అభివృద్ధికి తీసుకోవాల్సిన ప్రణాళికపై చిన్నారెడ్డి,అజయ్ కల్లం చర్చించారు. కొన్నేళ్ల క్రితం మహబూబ్ నగర్ కలెక్టర్ గా విధులు నిర్వహించిన సందర్భంగా అజయ్ కల్లం జోగులాంబ ఆలయాన్ని వెలుగులోకి తీసుకుని వచ్చి అభివృద్ధి పనులు చేపట్టారు. జోగులాంబ ఆలయ అభివృద్ధిలో ఉన్న అనుభవాన్ని అజయ్ కల్లం పంచుకున్నారు. జోగులాంబ ఆలయ అభివృద్ధి కోసం దేవాధాయ, ధర్మాధాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్ సహా ఆలయ కమిటీతో ఇప్పటికే రెండు సార్లు సమీక్షా సమావేశాన్ని నిర్భహించినట్లు చిన్నారెడ్డి తెలిపారు.వచ్చే 20 వ తేదీన మరోమారు సమావేశాన్ని నిర్వహించి జోగులాంబ ఆలయ అభివృద్ధి పనుల పై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు చిన్నారెడ్డి వివరించారు. సత్వరమే చేపట్టాల్సిన పనుల కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని చిన్నారెడ్డి పేర్కొన్నారు. తక్షణ పనులలో భాగంగా ఆలయ ప్రాంగణంలో లైటింగ్,పార్కింగ్, ఆలయ చరిత్రతో ప్రచార బోర్డులు పెట్టాలని, అందుకు బస్సు స్టాండ్స్, రైల్వే స్టేషన్స్, ముఖ్య ప్రదేశాలను ఎంపిక చేయాలని కమిటీకి ఆదేశించినట్లు చిన్నారెడ్డి తెలిపారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా బోటింగ్, టూరిజం అభివృద్ధి, అతిథి గృహాల నిర్మాణాలు, ఎవెన్యూ ప్లాంటేషన్, ఆర్చిల ఏర్పాటు వంటి పనులు చేపట్టనున్నట్లు చిన్నారెడ్డి పేర్కొన్నారు. ఈ భేటీలో వ్యవసాయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ రాఘవ రెడ్డి, రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ, సీడ్స్ గ్రోవర్స్ సంఘం అంతర్జాతీయ అధ్యక్షులు డాక్టర్ కేశవులు,తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల పై వివక్ష చూపరాదు లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి జి.సబితా





నాగర్ కర్నూల్, మార్చి 18 ప్రజా జ్యోతి

మానసిక వికలాంగుల పట్ల వివక్ష చూపరాదని డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి జి. సబిత అన్నారు. హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని నర్సింగ్ కళాశాలలో నాల్సా లీగల్ సర్వీసెస్ టు పర్సన్ విత్ మెంటల్ ఇల్నెస్ అండ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువెల్ డిజేబులిటీస్ కార్యక్రమానికి జడ్జి జి.సబిత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానసిక వైకల్యం గల వ్యక్తుల పట్ల వివక్ష చూపరాదని వారు మానసికంగా వైకల్యం చెంది ఉంటారని వారు ఏం చేస్తున్నారో వారికే తెలియదని వారి పట్ల సద్భావంతో మెలగాలని, మానవతా దృక్పథంతో ప్రేమను పంచాలని,వారికి ఆరోగ్యం బాగోలేని పక్షంలో చికిత్స చేయించాలని అన్నారు. 21 రకాలుగ శారీరక మానసిక వ్యక్తులు గుర్తించబడ్డారని వారిని వేదించడం నిర్భధించడం ఆహారం ఇవ్వకుండా ఉన్నా ఐదు సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందని అన్నారు. వికలాంగులను తల్లిదండ్రుల నుంచి కుటుంబం నుండి దూరం చేసే అధికారం ఎవరికి లేదని వికలాంగులకు కూడా ఓటు హక్కు వేసే అధికారం కేంద్ర ప్రభుత్వం కల్పించిందని అన్నారు. డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఏసీపి శ్రీరామ్ ఆర్య మాట్లాడుతూ వికలాంగులకు విద్యా అవకాశంతో పాటు వృత్తివిద్య తరగతులు నిర్వహించి వారికి ఉపాధి అవకాశాలు, వడ్డీ లేని రులుగు ఇవ్వాలని పరీక్షా సమయంలో వారికి ఎక్కువ సమయం ఇచ్చి వారికి సహాయకుల ను తోడుగా తీసు కుపోయే అవకాశం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్.సత్యనారాయణ, పానెల్ అడ్వకేట్ చేరుకు లక్ష్మయ్య, కళాశాల ప్రిన్సిపల్ గౌసియా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పీఎంశ్రీ, మొబైల్ అంగన్వాడి సెంటర్లని రద్దు చేయాలి

**- కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా**

**అలంపూర్, మార్చి 18(ప్రజా జ్యోతి) :**

ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే పీఎంశ్రీ పథకాన్ని, మొబైల్ అంగన్వాడి సెంటర్లను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదమ్మ, ఏమేలమ్మ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐసిడిఎస్ అంగన్వాడి కేంద్రాలకు పోటీగా మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలతో పిఎంశ్రీ పథకం కింద ప్రీ ప్రైమరీ కేంద్రాలను ప్రారంభించాలని కేంద్రం చేసిన నిర్ణయాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నామని అన్నారు. ఈ విధానం వల్ల ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసి ప్రైవేటీకరణకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. మొబైల్ అంగన్వాడి సెంటర్స్ వల్ల టీచర్స్ అండ్ హెల్పర్ అందించే సేవలు ప్రజలకు దూరం అవుతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఐసిడిఎస్ ను ప్రైవేటీకరించి ప్రజలకు సేవలను దూరం చేయాలని చూస్తున్నదని విమర్శించారు. తక్షణమే పిఎంశ్రీ పథకాన్ని రద్దు చేసి ఆ నిధులను ఐసిడిఎస్‌కు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అశాస్త్రీయ నూతన జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్రంలో అమలు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చూడాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీ ప్రకారం అంగన్వాడీలకు రూ.18 వేల వేతనం పెంచి, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మినీ నుండి మెయిన్ అయిన అంగన్వాడి టీచర్లకు ఇప్పటివరకు 10 నెలల వేతన బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందని, వేతనాలు వేతనాలు అందక కుటుంబాలని ఏవిధంగా పోషించుకోవాలని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు చెప్పినట్లు అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ కు గ్రాట్యూటీ, గుజరాత్ హైకోర్టు తీర్పు ప్రకారం పర్మినెంట్ చేయాలని సూచనలు చేశాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయస్థానాల సూచనలు సైతం పెడ చెవిన పెట్టాయని విమర్శించారు. తమ పోరాటం కేవలం అంగన్వాడీ అండ్ హెల్పర్స్ కోసం మాత్రమే కాదని ఈ దేశంలోని గర్భిణీలకు, చిన్నారుల కోసం నాణ్యమైన పౌష్టికాహారం అందించడం కోసం కూడా పోరాడుతున్నామని అన్నారు. రిటైర్మెంట్ అయిన అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్‌కు ఎలాంటి షరతులు లేకుండా ఆసరా పించన్ అమలు చేయాలన్నారు. ఎండాకాలంలో ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా ఒక పూటబడి మే నెల అంతా ఇద్దరికీ సెలవులు నిర్ణయం చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ లో ఖాళీ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించి అంగన్వాడి అండ్ హెల్పర్స్ పై అదనపు పని భారాలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ పరిరక్షణ కోసం, ప్రభుత్వ రంగాన్ని కాపాడుకునేందుకు దీర్ఘకాలంలో తాము చేసే కార్మిక వర్గ ఉద్యమాలకు ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కి అందించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వివి నరసింహ, జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, తెలంగాణ అంగనవాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సలోమి, సీతమ్మ, మోహనమ్మ, అరుణ, జ్యోతి, ఫరీద ,ఆది లక్ష్మి, పాల్గొన్నారు.




# విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పది పరీక్షలను ప్రశాంతంగా వ్రాయాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**

**నర్వ మార్చి 18 ( ప్రజా జ్యోతి )**

ఈ నెల 21వ తేదీ నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహిం చడం జరుగుతుందిని, విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలను రాయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మంగళవారం నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ మార్చి 21 నుంచి జరిగే పబ్లిక్ పరీక్షలకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని సంరక్షించుకుంటూ పరీక్షలకు సిద్ధం కావాల న్నారు. మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి వంట సిబ్బందితో మాట్లాడు తూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని వడ్డించాలన్నారు. పోషకాలతో కూడిన నాణ్యమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకుల ను ఆదేశించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను పరిశీలించి చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాల న్నారు. విద్యార్థుల సహకారంతోకిచెన్ గార్డెన్‌ను ఇంకా బాగా నిర్వహించు కోవాలన్నారు. అనంతరం పాఠశాలలోని అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను పరిశీలించి ఉపాధ్యాయులకు పలుసూచనలు చేశారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధి కారిని సౌభాగ్య లక్ష్మి, తహసీల్దార్ మల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, పాఠశాల హెచ్ఎం మరియు మండల విద్యాధికారి ఎన్ రామకృష్ణ, జిల్లా, మండల అధికారులు తదితరులు ఉన్నారు.



# పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

**కొడంగల్ మార్చి 18 ప్రజా జ్యోతి న్యూస్**

పదో తరగతి పరీక్షల్లో ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి అన్నారు, మంగళవారం కొడంగల్ ప్రభుత్వ బాలికల, బాలుర జిల్లా పరిషత్ పాఠశాలతో పాటు రావులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్యాడ్లు, పెన్నులు మాజీ మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా పిఏసిఎస్ చైర్మన్ కటకం శివకుమార్ గుప్తాలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిగా చదివి విద్యార్థులు పదో తరగతి పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతంలో విద్యార్థులకు చదువుతోపాటు ఆటల్లో కూడా ముందుండాలని సూచించారు. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో . ఎంఈఓ రామ్ రెడ్డి , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్. మురారి వశిష్ఠ, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మునీర్. అచ్చు కట్ల శ్రీకాంత్. మిఠాయి రాజేందర్, ముఖీద్ మరియు ఉపాధ్యాయులు కే సి వెంకటేష్ తదితర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# నాగసముద్రాలలో ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాలు

**- కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల డిమాండ్**



**కోహెడ, మార్చి 18(ప్రజా జ్యోతి):**

కోహెడ మండలంలోని నాగసముద్రాల గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ కొడముంజ రాజు భారీ అక్రమాలకు పాల్పడ్డాడని గ్రామస్థులు తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన తన భార్య, కుమారుడు, ఇంకా గ్రామానికి చెందిన కొంత మంది పేర్లపై తప్పుడు జాబ్ కార్డులు సృష్టించి లక్షల రూపాయలు దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు వెల్లు వెత్తాయి. ఈ అవకతవకలపై గ్రామస్తులు ప్రజావాణి ద్వారా కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, విచారణ చేపట్టి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గ్రామస్థుల ఫిర్యాదు తో అధికారులు ఈ వ్యవహారంపై దృష్టి సారించారు. త్వరలోనే పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన వారికి శిక్షలు విధిస్తామని సంబంధిత అధికారులు హామీ ఇచ్చారు. న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని, ఈ అక్రమాలపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు.

# అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించేది లేదు

**- సీఎంను కలిసిన ఎల్బీనగర్ కార్పొరేటర్లు**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి**

హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ గారు ఈరోజు అసెంబ్లీ లాబీలో సీఎం రేవంత్ రెడ్డి గారిని కలిశారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తనపై చేసిన అనుచిత వ్యాఖ్యలను సీఎం గారికి వివరించి న్యాయం చేయాలని కోరారు. స్పందించిన సీఎం అనుచిత వ్యాఖ్యలను ఉపేక్షించేది లేదని చట్టం ఎవరికి చుట్టం కాదని చట్ట ప్రకారం న్యాయం జరిగేలా చూస్తామని భరోసా కల్పించారు.

# ఫోటో,వీడియో గ్రాఫర్స్ కమిటీ ఎన్నిక

**నాగర్ కర్నూల్, మార్చి 18 ప్రజా జ్యోతి**


నాగర్ కర్నూల్ తాలూకా ఫోటో, వీడియో గ్రాఫర్స్ నూతన కమిటీని మంగళవారం స్థానిక నల్లవెల్లి రోడ్డులోని దేవకి ఫంక్షన్ హాల్ లో జరిగిన ఒక సమావేశంలో ఎన్నుకున్నారు. నాగర్ కర్నూల్ తాలూకా కు చెందిన ఐదు మండలాలలోని మండల అధ్యక్షులు ఫోటో వీడియో గ్రాఫర్లు దాదాపు 80 మంది కలిసి ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకొని ప్రమాణస్వీకారం చేయించారు. నాగర్ కర్నూల్ తాలూకా అధ్యక్షుడిగా తీగల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా ఎత్తప్ప శివ, కోశాధికారిగా ఎండి సలాంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండి ఏ సమస్యలు రాకుండా చూసు కుంటానని తన పై నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చినందుకు తాలూ కా ఫోటోగ్రాఫర్లకు ధన్యవాదాలు తెలిపారు.

## ఫైవ్ స్టార్ ఫైనాన్స్ వేధింపుల వల్ల వ్యక్తి మృతి

**-ఫైవ్ స్టార్ ఫైనాన్స్ ఏజెంట్ల పై చర్యలు తీసుకోవాలి**

**-బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి**

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చ్ 18:



ఫైవ్ స్టార్ ఫైనాన్సు ఏజెంట్ల, మేనేజర్ వేధింపులకు గురై నిప్పు అంటించుకున్న అలంపూర్ నియోజకవర్గం, క్యాతూరు గ్రామానికి చెందిన నర్సింహులు గత 20 రోజుల క్రితం పెట్రోల్ పోసుకొని అంటించుకున్న విషయం తెలిసిందే అయితే అప్పటి నుండి కర్నూల్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ 17వ తేదీన రాత్రి మృతిచెందాడు, వెంటాడి వేధించి మృతికి కారకులైన ఫైవ్ స్టార్ ఫైనాన్స్ యాజ మాన్యం పై చర్యలు తీసుకోవాలి మరియు బాదిత కుటుంబాని కి న్యాయం చేయాలి అధిక వడ్డీలు వేస్తూ ప్రజలను వేధిస్తూ,పిడిస్తు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఫైవ్ స్టార్ ఫైనాన్స్ ను మూసి వేయాలని ఆయా ప్రజా సంఘ నాయకులు గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎం ఆర్ పి ఎస్ దీక్షకు సంపూర్ణ మద్దతు

**-ఎం జె ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.వెంకటేష్**




నాగర్ కర్నూల్, మార్చి 18 ప్రజాజ్యోతి

ఎమ్మార్పీఎస్ దీక్షకు ఎం జె ఎఫ్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఎంజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి. వెంకటేష్ తెలిపారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎం.ఆర్.పి.ఎస్. ఆధ్వర్యంలో జరుగుతున్న 7వ, రోజు రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు కాలయాపన చేయకుండా అసెంబ్లీలో వెంటనే చట్టబద్ధత తీసుకురావాలని ఈ మధ్య ఉద్యోగ ఫలితాలు విడుదల చేసిన గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఇతర ఉద్యోగాల నియామకాల్లో ఎస్సీ వర్గీకరణ ప్రకారం భర్తీ చేయాలనీ, అదేవిధంగా మంత్రివర్గంలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో గూట విజయ్, జగన్ రాజ్,నాగన్న,కర్తల అర్జున్,భారీగారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం




నాగర్ కర్నూల్, (టౌన్)మార్చి 18 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని పోలీస్ శాఖ పెట్రోల్ పంపులో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మంగళవారం ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ సూచన మేరకు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ ఎస్ఐ మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ పెట్రోల్ బంక్‌కు వచ్చే కస్టమర్లతో పాటు ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించడమే లక్ష్యంగా ప్రారంభించడం జరిగిందని, పెట్రోల్ బంక్‌కు వచ్చే వినియోగదారులు, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని అనుకోరారు.

## పారిశుద్ధ్య కార్మికుల చేత పాఠశాల పరిసరాలను శుభ్రం చేయించాలి

నర్వ మార్చి 18 ( ప్రజా జ్యోతి )

పాఠశాలలోని పరిసరాలను గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల చేత శుభ్రం చేయించాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి శానిటేషన్ పనులు చేపట్టాలని పాఠశాల హెడ్మాస్టర్ రామకృష్ణను ఆదేశించారు. పాఠశాలకు ఎన్ని శానిటేషన్ నిధులు మంజూరయ్యాయని ప్రశ్నించారు. పాఠశాల హెడ్మాస్టర్ శానిటేషన్ నిధులు రాలేదని చెప్పడంతో వెంటనే కలెక్టర్ అక్కడి నుంచే జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు కు ఫోన్ చేసి మాట్లాడారు. నర్వ జెడ్పీ స్కూల్ కి శానిటేషన్ నిధులు ఎన్ని మంజూరయ్యాయని,ఎన్ని విడుదల చేశారో నివేదిక ఇవ్వాలని కలెక్టర్ డిఈఓను ఆదేశించారు.అనంతరం పాఠశాల లో అటల్ ఇన్నోవేషన్ మిషన్ ద్వారా నీతి ఆయోగ్ ప్రారంభించిన కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులలో ఆవిష్కరణ, సృజ నాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడానికి ఉద్దేశించ బడిన అటల్ టింకరింగ్ ల్యాబ్ ను పరిశీలించారు. ల్యాబ్‌లో అవసరమైన పరికరాలు లేకపోవడం ,ల్యాబ్ వినియోగించుకోక పోవడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



అక్కడి నుంచే జిల్లా సైన్స్ అధికారికి ఫోన్ చేసి ల్యాబ్‌కు అవసరమైన పరికరాలను పంపించాలని ఆదేశించారు. ల్యాబ్ ను వినియోగంలోకి తీసుకురావాలని పాఠశాల హెచ్ ఎంకు కలెక్టర్ సూచించారు. పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సైన్స్ ఉపాధ్యాయులు ల్యాబ్ ను వినియోగించుకుని విద్యార్థులలో ఆవిష్కరణ, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందిం చాలని సూచించారు.

## ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలి బేబి వార్మ్ యంత్రాన్ని అందుబాటులో ఉంచాలి



**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**

నర్వ మార్చి 18 ( ప్రజా జ్యోతి )

మారుమూల ప్రాంత ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన మెరుగైన వైద్యాన్ని అందించడంతోపాటు వైద్యులు ఎల్లప్పుడూ అందు బాటులో ఉండాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం నర్వ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ల్యాబ్,ప్రసూతి గది, ఇన్ పేషెంట్ వార్డును పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రసూతి గదిలో బేబి వార్మ్ యంత్రాన్ని అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఎండకు వెళ్లిన సమయంలో వడ దెబ్బ తగలకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. ఆస్పత్రికి ఎన్ని ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు వచ్చాయని తెలుసుకున్నారు.ఈ డీ డీ క్యాలెండర్, నెలవారీ ప్రసవాల రిపోర్టు,ఓపీ రిజిస్టర్, అటెండెన్స్



రిజిస్టర్‌లను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. వైద్య సేవల గురించి ఆస్పత్రి సిబ్బందికి సూచనలు చేశారు.అనంతరం మండల పరిధి లోని యాంకి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నిర్వహిస్తున్న అంగన్ వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నారుల విద్యా సామర్థ్యాలను కలెక్టర్ ప్రత్యేకంగా చూశారు.చిన్నారులతో పండ్లు,వాటి రంగుల పేర్లను చెప్పించారు. అభిజ్ఞ అనే ఐదేళ్ల చిన్నారి ఏ ఫర్ ఆపిల్ నుంచి జెడ్ ఫర్ జీబ్రా వరకు పదాలు చెప్పడంతో కలెక్టర్ అభిజ్ఞను ప్రత్యేకంగా అభినందిచారు. ఆమెతో పాటు పిల్లలందరికీ చాకెట్లను ఇచ్చారు.పక్కనే ఉన్న మోడల్ (కంటైనర్) అంగన్ వాడి కేంద్రాన్ని ప్రారంభించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని డి డబ్ల్యు ఓ జయ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి,నర్వ తహాసిల్దార్ మల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్,పి హెచ్ సీ వైద్యులు,ఎంపీఓ రాఘవేందర్,ఏపీఓ,మండల అధికారులు పాల్గొన్నారు.

## హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా కె. సంతోష్ కుమార్ ఎంపిక

**- పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తూనే హెచ్ డబ్ల్యు ఓ గా మరో ఉద్యోగం**

**- ఆనందం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు, స్నేహితులు**

కొడంగల్ మార్చ్ 18 ప్రజా జ్యోతి న్యూస్ :

తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ అధికారి నియామక పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి, రాష్ట్రవ్యాప్తంగా 581 సంక్షేమ వసతి గృహాల అధికారుల ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులతుది జాబితాను టీజీపీఎస్సి సోమవారం వెల్లడించింది, వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన రమణయ్య, వెంకటలక్ష్మి ల కుమారుడు కె. సంతోష్ కుమార్ హాస్టల్ వెల్ఫేర్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు, 2019లో పంచాయతీ కార్యదర్శిగా ఎంపికైన సంతోష్ కుమార్ బోంరాస్ పేట్ మండలం సాలిండపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించాడు, ప్రస్తుతం అదనపు కలెక్టర్‌గా ఉమా హారతి సీసీగా కొనసాగుతూనే పట్టుదలతో చదివి జోనల్ స్థాయిలో 19వ ర్యాంకు సాధించి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా ఎంపికయ్యాడు, ఒక ప్రభుత్వ ఉద్యోగం వస్తే చాలు అనుకునే ఈ రోజులలో పట్టుదలతో కృషిచేసి



హాస్టల్ వెల్ఫేర్ అధికారిగా ఉద్యోగం సాధించి నేటి సమాజంలో యువతకు ఆదర్శంగా నిలిచాడు, సంతోష్ కుమార్ హాస్టల్ వెల్ఫేర్ అధికారిగా ఎంపిక వడంతో తోటి ఉద్యోగులు, గ్రామస్తులు, స్నేహితులు, బంధువులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ శు భాకాంక్షలు తెలియజేశారు.

# వేసవి ప్రారంభంలోనే మొదలైన కరెంటు కష్టాలు

**- 10గంటలు పవర్ కట్ ఉన్నా పట్టించుకోని అధికారులు**

అందోలు, మార్చ్18 (ప్రజాజ్యోతి):



మండుటెండలు మొదలవ్వనే లేదు అప్పుడే పవర్ కట్ల పరంపర మొదలయింది. వేసవి ప్రారంభంలోనే కరెంటు కష్టాలు ఈ స్థాయిలో ఉంటే ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితి ఏ విధంగా ఉంటుందోనని రైతులు ప్రజలు జంకుతున్నారు. మండలంలోని నేరడిగుంట ఫీడర్ నుండి చుట్టుపక్కల గ్రామాలకు పవర్ సప్లై జరుగుతుంది. అయితే మంగళ వారం ఉదయం ఎనిమిది గంటలకు పోయిన కరెంటు సాయంత్రం ఐదు వరకు రాకపోవడంతో రైతులు పొలాల వద్ద మీకు బిక్కు బిక్కుమంటూ ఎదురు చూశారు. ఇళ్లల్లో కరెంటు లేకపోవడంతో వేసవి తాపంతో ఎక్కువైన ఉక్కపోత భరించలేక వృద్ధులు, పిల్లలు పచ్చని చెట్ల వైపు పరుగులు తీశారు. పరిస్థితి ఇది అని అధికారులకు పలుమార్లు ప్రజలు విన్నవించినా ఫలితం లేకపోయింది. అధికారుల నుంచి సరైన స్పందన రాలేదు. ఈ విషయమై రైతులు స్పందిస్తూ యాసంగి పంట అంతా బోరు నీటి ఆధారంగానే పండుతుందని, ఇప్పటికే నీరు అందక పలుచోట్ల పంటలు ఎండిపోతున్నాయన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే వేసిన పంటలు చేతికి వచ్చుదు దేవుడు ఎరుగు పెట్టిన పెట్టుబడి కూడా నష్టపోయే అవకాశం ఉందని వాపోయారు. అధికారులు ఈ విషయంపై స్పందించి పవర్ కట్లు లేకుండా చూడాలని కోరుతున్నారు.

# జిల్లాలో వేగంగా జరుగుతోన్న ఎల్ఆర్ఎస్ ప్రక్రియ

**- ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు దరఖాస్తుదారుల చొరవ**

**- 25 శాతం రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**- మార్చి 31లోగా రుసుము చెల్లించి ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ (ప్రజాజ్యోతి) 18 మార్చి-2025




అనధికారలే అవుట్ ప్లాట్లు, అనధికారలే అవుట్‌లను క్రమబద్ధీకరించే ఉద్దేశంతో 2020 సంవత్సరంలో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ను మార్చి 31, 2025లోగా క్రమబద్ధీకరించి రుసుము చెల్లించిన వారికి 25 శాతం రాయితీ లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. జిల్లాలో లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) కోసం దరఖాస్తు చేసుకున్న వారు రుసుము చెల్లించి.. రాయితీని పొందుతూ. ప్లాట్లను క్రమ బద్ధీకరణ చేసుకునేందుకు చొరవ చూపుతున్నారని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో మునిసిపల్ కార్యాలయాల్లో నిర్వహిస్తోన్న ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 22,000 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు క్రమబద్ధీకరణకు రుసుము చెల్లించడానికి సిద్ధంగా ఉన్నాయని, హౌస్ ఓనర్స్‌కి మెసేజ్ ద్వారా తెలియజేయడం జరుగుతుందని దరఖాస్తు దారులకు 25 శాతం రాయితీనిస్తూ, వెంటవెంటనే భూమి క్రమబద్ధీకరణకు సంబంధించిన ప్రొసీడింగ్ లు జారీ చేయడం జరుగుతోందని వివరించారు. ఎల్ఆర్ఎస్ పథకాన్ని సులభతరం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. మిగిలిన దరఖాస్తుదారులు కూడా నిర్ణీత గడువులోపు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి తమ ప్లాట్ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని, రాయితీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలన్నారు. ఎల్ఆర్ఎస్ అమలులో పలువెసులుబాట్లు కల్పిస్తున్న నేపథ్యంలో నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. సామాన్య ప్రజలు ఇబ్బంది పడకుండా ఎల్ఆర్ఎస్ కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎస్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ కోసం సంబంధించి ఏదేని సలహాలు కొరకు మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణను ఉపయోగించుకునేలా అవగాహన కల్పించాలని, దరఖాస్తుదారులందరికి ఫోన్ కాల్ చేసి రాయితీని వినియోగించుకునేలా మునిసిపల్ సిబ్బంది ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల ఎంపిడిఓలు ఎల్ఆర్ఎస్ పై దరఖాస్తు దారులకు ఫోన్ కాల్ చేసి ఈ నెల 31లోపు.. 25 శాతం రాయితీని ఉపయోగించుకోవాలని అవగాహన కల్పిస్తున్నారు. సంబంధిత సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఈ సేవలను పొందవచ్చునని, మార్చి 31 లోపు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నారు. సందేహాల నివృత్తికి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయకేంద్రం నంబర్ 9154293341,అలాగే రామాయంపేట పురపాలక సహాయ కేంద్రం నంబర్ 9963290800 లలో సంప్రదించవచ్చని తెలియజేస్తున్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు.

**-ముఖ్యఅతిథిగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసినీ రెడ్డి.**


వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మార్చ్ 18



వెల్దుర్తి మండలం మానేపల్లి గ్రామంలో మంగళవారం పెద్దమ్మ ఆలయం వార్షికోత్సవాలలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, వైసిపి సుధాకర్ గౌడ్, రాష్ట్ర ఫిషర్ మెన్ కార్యదర్శి తలారి మల్లేష్, మాజీ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు శేఖ గౌడ్, నంబూద్రి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల జేఏసీ జిల్లా చైర్మన్ గా కిషన్ రెడ్డి

నవపేట్. మోమిన్ పేట్ మార్చి 18 (ప్రజాజ్యోతి)



పంచాయతీ కార్యదర్శుల జేఏసీ జిల్లా చైర్మన్ గా నవాబ్ పెట్ మండలం యావపూర్ పంచాయతీ కార్యదర్శి కిషన్ రెడ్డిని ఎన్ను కోవడం జరిగింది. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఉన్న రవీంద్ర మండపంలో పంచాయతీ కార్యదర్శుల జేఏసీ చైర్మన్ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నిక వాడివేడిగా జరిగాయి. జిల్లా చైర్మన్ గా కిషన్ రెడ్డిని పంచాయతీ కార్యదర్శులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ కిషన్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరిం చేందుకు కృషి చేస్తానని తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల సమస్యలు అధికారుల దృష్టికీ, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు. ఏ పంచాయతీ కార్యదర్శికి కష్టం వచ్చిన వారి వెంట తాము ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ప్రసన్న కుమార్,రాములు, రాజు తదితరులు ఉన్నారు.

## బాధ్యత కుటుంబానికి నిత్యవసరకులు పంపిణీ



కౌడి పల్లి ప్రజా జ్యోతి మార్చి18

ఇటీవల చెరువులో పడి అకాల మరణం పొందిన కుటుంబానికి నేనున్నానంటూ భరోసా కల్పించి వారి కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు ధన్ సింగ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచితనానికి మారుపేరుగా కష్టాల్లో సహాయం చేస్తూ ఆపదలో ఆదుకోవడానికి నేనున్నానంటూ పేదవారికి సహాయం చేస్తూ ముందుకు వెళుతున్న ధన్ సింగ్ బాధ్యత కుటుంబానికి 50 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు కార్యక్రమంలో యువ నాయకులు సునావత్ శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

## కల్హేర్ పోలీసులు 40 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత:ఎస్సై వెంకటేశం

కల్హేర్ మార్చి 18(ప్రజాజ్యోతి) :

సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండల పరిధిలోని మాసన్ గ్రామ శివారులో బ్రిడ్జి వద్ద ఉదయం అందాజా 9 గంటల సమయంలో (ఎన్.హెచ్) 161 గల దాని పై వాహనాల తనఖీ చేస్తున్న సమయంలో బీదర్ నుండి నాందేడ్ వైపు రెండు లారీలు AP28TA7550 (ఏపీ28టిఏ7550) &AP28TC 9549 (ఏపీ28టిసి9549) గల లారిలో అక్రమంగా 45 టన్నుల రేషన్ బియ్యం తరలిస్తూన్న వాటిని ఎస్సై వెంకటేశం పట్టుకొని సివిల్ సప్లియ్ అధికారి అప్పగించి, రేషన్ బియ్యం ఎం.ఎల్.సి MLS పాయింట్ నారాయణఖేడ్ లో జామా చేసి, సివిల్ సప్లియ్ అదికారి విజయ లక్ష్మి పిర్యాది మేరకు AP28TA7550 (ఏపీ28టిఏ7550) డ్రైవర్ ఖజమియా, నివాసం. బొంగుర్, బీదర్ జిల్లా, లారి యజమాని ఆయుబ్ అలీ, AP 28TC 9549 (ఏపీ28టిసి9549) డ్రైవర్ జుల్ఫిఖర్, నివాసం పిట్లం అట్టి లారి యజమాని మీర్జాలపై కేసు నమోదు చెయ్యడం జరిగిందని ఎస్సై వెంకటేశం తెలిపారు. ఇందులో సీఐ చంద్రశేఖర్ రెడ్డి, సివిల్ సప్లియ్ అధికారి కల్హేర్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.